# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

గురువారం 22, ఆగష్టు 2024 16 పేజీలు




2లో..

## మంథని సమగ్రాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తా

- మహిళలను కోటీశ్వరులను చేయటమే ప్రభుత్వ లక్ష్యం
- రాష్ట్ర ఐటీ పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు

# చినుకుపడితే.. చిత్తడే





## వర్షపు నీటితో కాలనీలు జలమయం

- పాత డ్రైనేజీలు, మురికి కాలువలతోనే సమస్యలు
- రోడ్లపైకి వస్తున్న మురుగు నీరు
- వర్షం నీరు ఇళ్లలోకి రావడంతో తీవ్ర ఇబ్బందులు
- ఏరియా ఆసుపత్రిలోకి వర్షం నీరు
- తీవ్ర ఇబ్బందులు పడ్డ రోగులు
- ప్రాథమిక సహకార సంఘంలోకి వర్షపు నీరు
- తడిసిన ఎరువులు, రేషన్ బియ్యం
- వరద నీటితో ఇబ్బందులు పడుతున్న ప్రజలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :గతంలో నిర్మించిన డ్రైనేజీలు మురికి కాలువలు చిన్నగా ఉండడంతో భారీ వర్షాలతో వరద నీరు రోడ్డుపైకి రావడం ఆ మురికి నీరు రోడ్ల వెంట ఇళ్లలోకి రావడంతో దుర్వాసనతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో భారీ వర్షం పడినప్పుడల్లా మురికి కాలువలు డ్రైనేజీలుపై నుండి వరద నీరు రోడ్డుపైకి వచ్చి పలు కాలనీలోని ఇండ్లలోకి నీరు వెళ్లడంతో ఆయా కాలనీలో వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు. జగిత్యాలలో కొన్ని సంవత్సరాల క్రితం నిర్మించిన డ్రైనేజీలు కాలువలు పూర్తిగా చిన్నగా ఉండడంతో వర్షపునీరు కాలువల పైనుండి రోడ్డుపైకి వచ్చి ఇళ్లలోకి వెళుతున్నాయి. జగిత్యాల పట్టణంలోని మంచినీళ్ల అబ్బాయి గంజి రోడ్డు టవర్ సర్కిల్ మార్కెట్ రోడ్ పాత బస్టాండ్ అశోక్‌నగర్ విద్యానగర్ మోతె రోడ్డు కృష్ణానగర్ కొత్త బస్టాండ్ కీలగడ్డ ధరూర్ క్యాంపు తదితర వార్డులలో వర్షం అధికంగా పడినప్పుడల్లా వర్షపు నీరు రోడ్లపైకి రావడం ఇళ్లలోకి డ్రైనేజీ నీరు వెళ్లడం తో తీవ్ర దుర్వాసనతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందు లు పడుతున్నారు. అంతే కాకుండా గత నాలుగు రోజుల క్రితం భారీ వర్షం పడడంతో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వర్షపు నీరు రావడంతో రోగులు భయబ్రాంతులకు గురయ్యారు. వరద నీరు వార్డు పక్కనే ఉన్న టాయిలెట్స్ పైగల స్లాబ్ నుండి వర్షపునీరు లీకై పేషెంట్స్ ఉన్న వార్డులోకి వచ్చి చేరాయి. వార్డు నుంచి వచ్చిన నీరు వరండాలోకి రావడంతో రోగులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. టాయి లెట్స్ దగ్గర నుంచి వర్షపునీరు రావడం కారణంగా వచ్చిన వర్షపు నీరు వరద

2లో..



దుర్వాసనతో రోగులు వారితో పాటు ఉన్న వ్యక్తులు ఎటు వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. అయితే స్పందించిన ఆసుపత్రి సిబ్బంది వార్డులో నుండి వరండా మీదుగా వర్షపు నీటిని బయటకు తోడేసారు.



2లో..

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలి

- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- పోత్గల్ పిహెచ్‌సి ఆకస్మిక తనిఖీ

సిరిసిల్ల బ్యూరో, ఆగస్టు 21, ప్రభాతవార్త ః ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని ఆసుపత్రికి వచ్చే రోగులకు సంబందించి అన్ని పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా డాక్టర్, వైద్య సిబ్బందిని ఆదేశించారు. బుదవారం ముస్తాబాద్ మండలం పోత్గల్ పిహెచ్‌ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రక్త పరీక్షలు చేసే ల్యాబ్, పార్మసీ, వాక్సినేషన్ రూం, ఓపీ చెక్ చేసే గది, ఓపీ రిజిష్టర్‌ను పరిశీలించి రోజుకు ఎంత మంది



# మున్సిపాలిటీలో డ్రైనేజీ వ్యవస్థను పరిశుభ్రంగా ఉంచాలి

జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : మున్సిపాలిటీలో డ్రైనేజీ వ్యవస్థను పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు. బుధవారం జగిత్యాల మున్సిపాలిటీలో డ్రైనేజీ వ్యవస్థను, ముంపు ప్రాంతా లను కలెక్టర్ పరిశీలించారు. డ్రైనేజీ వ్యవ స్థను శుభ్రంగా ఉంచుటకు ఎప్పటి కప్పుడు శానిటేషన్ చేయించాలని మున్సిపల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వర్షాకాలంను దృష్టిలో ఉంచుకొని నీటి నిల్వలు ఉండకుండా ఇండ్లలోకి నీరు వెళ్లకుండా నీటిని దారి మళ్లించి పెద్ద డ్రైనేజీని నిర్మిం చడానికి తగిన చర్యలు తీసుకోవాలని అధి కారులకు సూచించారు. కలెక్టర్ వెంట జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, మున్సిపల్ కమిషనర్, ఎమ్మార్వో, వివిధ శాఖ అధి కారులు పాల్గొన్నారు.

## కోవర్టుగా మారిన.. దళ కమాండర్ రాధను హతమార్చిన మావోయిస్టులు..

పోలీసుల కోవర్టు కుట్రలో భాగమై.. విప్లవ ద్రోహిగా మారినందుకు నీల్సో (రాధ)ను హతమార్చాం..

మావోయిస్టు ఏవోబి కార్యదర్శి గణేష్..



8లో..

## చినుకు పడితే చిత్తడే

(మొదటి పేజీ తరువాయి..)

కాగా వర్షానికి నీరు వస్తుందనే ఇటీవల చేపట్టిన మరమ్మత్తులలో స్లాబ్‌లకు ప్లాస్టరింగ్ చేసి వదిలేయడం మూలాన ఇబ్బంది తలెత్తుందని అక్కడి రోగులు వాపోతున్నారు.కాగా జగిత్యాల జిల్లాలో ఐదు మున్సిపాలిటీలు జగిత్యాల కోరుట్ల మెట్‌పల్లి రాయికల్ ధర్మపురితో పాటు 20 మండలాలు ఉన్నాయి.కాగా మున్సిపల్ సంబంధించిన పట్టణాలలో అనేక సంవత్సరాల క్రితం వేసిన డ్రైనేజీలు మురికి కాలువలు చిన్నగా ఉండడం చేత కొన్ని ప్రాంతాలలో వర్షపునీరు డ్రైనేజీ నుండి రోడ్డుపైకి రావడం రోడ్డుపైకి వచ్చిన వర్షపునీరు మురికి నీరు ఆయా కాలనీలోకి ఇళ్లలోకి పోవడంతో దుర్వాసన రావడంతో కాలనీల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.వర్షాలు పడ్డప్పుడల్లా అనేక ప్రాంతాలలో రోడ్లు సక్రమంగా లేకపోవడం చేత వరద నీరు రోడ్లపై ఉండగా ద్విచక్ర వాహనదారులు భారీ వాహనదారులు వెళ్లేటప్పుడు గుంతలలో పడి తీవ్ర గాయాల పాలవుతున్నారు.వరద నీరు గంటల తరబడి రోడ్లపై వెళ్లడంతో గుంతల మాయమైన రోడ్లు మరమ్మత్తులు చేయకపోవడంతో వర్షపునీటిలో గుంతలు కనిపించకపోవడంతో ప్రయాణికులు ప్రమాదన గురై తీవ్రగాయాలతో ఆసుపత్రిలో చేరుతున్నారు.వర్షాకాలంలో మున్సిపల్ సిబ్బంది పూర్తిస్థాయిలో డ్రైనేజీలలో చెత్తాచెదారం తొలగించాలని వర్షపునీరు సక్రమంగా వెళ్లిపోతే కొంత వరకు రోడ్లపైకి వరద నీరు రాకపోవచ్చని పలువురు అభిప్రాయపడుతున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు జిల్లాలో అనేక సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన అమృతకాలంలో డ్రైనేజీలను తొలగించి జనాభా కనుగుణంగా మురికి కాలువలు డ్రైనేజీలను నిర్మించాలని అంతేకాకుండా గుంతల మాయమైన రోడ్లను మరమ్మత్తులు చేయాలని అలాగే ఏరియా ఆసుపత్రిలో వర్షపు నీరు రాకుండా గోడలు నుండి వర్షపు నీరు లీకు కాకుండా చూడాలని అలాగే జగిత్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో వరద నీరు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# మంథని సమగ్రాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తా

**- మహిళలను కోటీశ్వరులను చేయటమే ప్రభుత్వ లక్ష్యం**
**- మంథని ని పారిశ్రామిక జోన్‌గా ఏర్పాటు చేస్తాం**
**- అందరికి అందుబాటులోనే నూతన మున్సిపల్ కార్యాలయం**
**- రాష్ట్ర ఐటీ పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు**



మంథని - ప్రభాతవార్త

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే మంథని మున్సిపాలిటినీ సమగ్రాభివృద్ధి దిశగా తీసుకెళ్లటానికి తాము కృషిచేస్తామని మంథనిలో నూతనంగా నిర్మించే మున్సిపల్ భవనాన్ని ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా నిర్మించటమే కాకుండా మంథనిని పారిశ్రామిక జోన్‌గా ఏర్పాటు చేస్తామని అదేవిధంగా రానున్న రోజుల్లో మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దటమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. బుధవారం మంథని మున్సిపల్‌లో టియుఎఫ్ఐడిసికింద రూ.13.95లక్షలతో 7 ప్యాకేజీల్లో పట్టణంలో సిసిరోడ్లు, డ్రైనేజీల నిర్మాణ పనులకు ఆయన పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ, మున్సిపల్ చైర్‌పర్సన్ పెం ద్రు రమసురేష్‌రెడ్డితో కలసి శంకుస్థాపన చేశారు. అనంతరం గాంధీచౌక్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ అభివృద్ధి లో మంథని పట్టణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దే దిశగా చర్యలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు. ఈపనులు వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకవస్తామన్నారు. అదేవిధంగా పట్టణంలో వెజ్ నాన్‌వెజ్ మార్కెట్ల నిర్మాణం మొదలగు అభివృద్ధి పనులు చేపట్టడానికి చర్యలు తీసుకుంటామన్నారు. నూతనంగా నిర్మించే మున్సిపల్ కార్యాలయాన్ని ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా అందరికి అనుకూలమైన స్థలంలో నిర్మాణం చేయటం జరుగుతుందని దీనిపైన ప్రజలు అపోహాలు పెంచుకోవలసిన అవసరం లేదన్నారు. నూతనంగా ప్రారంభించిన 3స్వచ్ఛ ఆటోలతో మంథని ప్రాంతంలో పారిశుద్య నిర్వాహణ మరింత మెరుగు పడుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలోఇచ్చిన హామీలను నెరవేరుస్తుందన్నారు. మహిళలను కోటీశ్వరులను చేయటానికి ఇందిరా మహిళా శక్తి కార్యాక్రమాన్ని రూపొందించామని వచ్చే 5సంవత్సరాల్లో లక్షకోట్ల బ్యాంకు రుణాలను అందజేసి మహిళలచే వివిధ రకాల వాణిజ్య,వ్యాపార యూనిట్లను ఏర్పాటుకు కృషిచేయటం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో మహిళలచే 12 రకాల వాణిజ్య,వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు అవకాశాలను గురి ్తంచామని మార్కెట్ డిమాండ్‌ను బట్టి వ్యాపార యూనిట్లను ఏర్పాటు చేస్తున్నామని ఆయన అన్నారు. మంథని ప్రాంతంలో రూ.40లక్షలతో 25మహిళా సంఘాలచే మైక్రో ఎంటర్ ప్రైజెస్ ఏర్పాటు చేశామని ప్రస్తుతం 165 మహిళా సంఘాలకు రూ.20కోట్ల 67లక్షల బ్యాంకు లింకేజీ రుణం పంపిణీ చేశామని అన్నారు. మహిళలు వ్యాపారాల్లో రాణించి గొప్పగా ఎదగాలని వారికి కావల్సిన అన్ని సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. మహిళా సంఘాలను స్టడీ టూర్‌కు తీసుకెళ్లే విధంగా జిల్లా అదనపు కలెక్టర్ చరయలు తీసుకోవాలన్నారు. ఎంపి గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలంలో ఏలాంటి అభివృద్ధి పనులు చేపట్టకపోవటంతో మంథని ప్రాంతం వెనుకబడిపోయిందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మంత్రి శ్రీధర్‌బాబు ఆద్వర్యంలో అభివృద్ధి జరుగతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడింగ్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాశ్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ అరుణశ్రీ, ఆర్డీవో హనుమనాయక్, మున్సిపల్ వైస్ చైర్మన్ సీపతి బానయ్య, డిసిసి అదికార ప్రతినిధి ఇనుముల సతీష్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, మండల ప్రచార కన్వీనర్ ఒడ్నాల శ్రీనివాస్, జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్‌తో పాటు కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

## పాఠశాలలో విద్యార్థినిపై దండన

### రక్తస్రావం

జగిత్యాల రూరల్, ప్రభాతవార్త

జగిత్యాల జిల్లాలో టి ఆర్ నగర్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం మధ్యాహ్నం ఏడు సంవత్సరాల అకిత అనే విద్యార్థిని గణితం బోధించే కుమార్ అనే టీచర్ హోంవర్క్ చేయలేదని చెంపపై కొట్టడంతో చెవిలో నుంచి రక్తస్రావం జరిగింది దీనిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన తల్లిదండ్రులు స్థానిక ఆర్ఎంపి దగ్గర చికిత్స చేయించారు దీనిపై టీచర్ ని వివరణ కోరగా చెంప మీద మెల్లిగా చేత్తో కొట్టానని చెవి రింగు తగలడం మూలాన రక్తస్రావం జరిగిందని తెలియజేశారు దీనిపై స్థానికులు తీవ్ర ఆగ్రహం



వ్యక్తపరిచారు సంబంధిత అధికారులు ఎటువంటి చర్యలు తీసుకుంటారు వేచి చూడాలి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుకుంటున్నారు

## స్త్రీ నిధి రుణాలను రికవరీ చేయాలి

### జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

ప్రభాతవార్త ప్రతినిధి,జనగామ :

స్త్రీ నిధి రుణాలను యాభైశాతం రికవరీ చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌భాషా జిల్లా పంచాయతీ, గ్రామీణాభివృద్ధిశాఖ ఆద్వర్యంలో మండల సమాఖ్య అధ్యక్షులు ఏపీఎంలతోస్త్రీ నిధి జిల్లాస్థాయి కమిటీ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 12మండలాల వారీగా మొత్తం టీఎల్ఎఫ్‌లు ఒకటి ఎస్ఎల్ఎఫ్‌లు 36కాగా, సెర్ప్ కింద వీఓలు 466మంది ఉన్నారన్నారు. మహిళా శక్తి పథకం కింద కొత్త ఎంటర్‌ప్రైజ్‌లకు స్త్రీనిధి అధిక రుణాలను నిబంధనల మేరకు మంజూరు చేయాల న్నారు. క్రెడిట్ ప్లాన్‌పెంచాలన్నారు. తక్కువశాతం స్త్రీ నిధి రుణాల రికవరీ ఉన్న మండలాలు తప్పనిసరిగా 50శాతం రికవరీకి చేరుకోవాలని సూచించారు.అలాగే 33 నుంచి 55శాతం రుణాల రికవరీ ఉన్న మండలాలు 85శాతం రుణాల రికవరీ సాధించాలని తెలిపారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలి

(మొదటి పేజీ తరువాయి..)

రోగులు ఆసుపత్రికి వస్తున్నారో డాక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వర్షాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని వైద్యులు, సిబ్బంది నిత్యం అప్రమత్తంగా ఉండలన్నారు. ఆసుపత్రికి వచ్చిన రోగులకు అన్ని పరీక్షలు ఇక్కడే నిర్వహించి వైద్య సేవలను అందించాలన్నారు. అన్ని రకాల సీజనల్ వ్యాధులకు సంబందించిన రక్త పరీక్షలు ఇక్కడే చేయాలని కావాల్సిన కిట్స్, పరికరాలు అందిస్తామని కలెక్టర్ తెలిపారు. కుక్క, కోతుల దాడులతో వచ్చే వారిని ఎప్పటికప్పుడు వైద్యం అందించాలని, వ్యక్తిగత పరిశుభ్రతపై అందరికి అవగాహన కల్పించాలని సూచించారు. ఇంకా ఏమైనా అవసరం ఉన్నాయా అని డాక్టర్, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గూడెంలోని ఆయుష్మాన్ భారత్ కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఓపీ రిజిష్టర్ తనిఖీ చేసి రోజు ఎంత మంది రోగులు వస్తున్నారని ప్రశ్నించారు. అక్కడ నుంచి సమీపంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. పిల్లల హాజరు రిజిష్టర్‌ను వారికి అందుతున్న ఆహార పదార్థాలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్యురాలు గీతాంజలి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కష్టాలను మరిచి అందరితో స్నేహాభావంగా ఉండాలి

### జూనియర్ సివిల్ జడ్జి ఇ.సుచరిత

జనగామ టౌన్, ఆగస్టు 21 ప్రభాతవార్త :

వృద్ధాశ్రమంలో అందరూ కూడా కష్టాలను మరిచి అందరితో స్నేహాభావంగా ఉండాలని జనగామ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఇ.సుచరిత అన్నారు. తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికారి సంస్థ ఆదేశానుసారం బుధవారం జనగామ జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ వృద్ధుల దినోత్సవం సందర్భంగా జనగామలోని రుద్రమదేవి మహిళా మాక్స్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కోమటిరెడ్డి సుశీలమ్మ వృద్ధాశ్రమంను జనగామ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి ఇ.సుచరిత సందర్శించారు. ఈసందర్భంగా సుచరిత మాట్లాడుతూ వృద్ధాశ్రమంలో ఒకరినొకరు కలిసి ఉండాలని, మీకు వచ్చిన విద్యను ఒకరినొకరు నేర్చుకోవాలని, ఎప్పుడూ మీరు ఎదుర్కొన్న కష్టాలను గుర్తు చేసుకోకుండా అందరితో కలిసి స్నేహాభావంగా ఉండాలని సూచించారు. జీవితంపై విరక్తిని పెంచుకోవద్దని సూచించారు. తోటి వృద్ధులతో సరదాగా ఉండాలన్నారు. అనంతరం వృద్ధులతో మాట్లాడి వారి వ్యక్తిగత ఆరోగ్య స్థితిగతులను, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఓల్డ్ ఏజ్ హోంను నిర్వహిస్తున్న ప్రెసిడెంట్ లక్ష్మణ్‌కు వృద్ధులు, అనాథ పిల్లలతో వారానికి ఒకసారైనా మమేకమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీచేశారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ టి.లక్ష్మణ్; చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాది మంచాల రవీందర్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులు రాగల్ల శ్రీహరి, ఎట్టబోయిన జోష్న, దేవేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆసుపత్రుల నిర్వహణపై కలెక్టర్ సమీక్ష

హన్మకొండజిల్లాబ్యూరో- ప్రభాతవార్త:

ప్రభుత్వ ఆసుపత్రులలో డాక్టర్లు, సిబ్బంది బయోమెట్రిక్ యంత్రాల ద్వారా హాజరు నమోదు చేసుకొని ఆ వివరాలను గ్రూపులో అప్డేట్ చేయవలసిందిగా హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆసుపత్రుల సూపరింటెంట్‌లను ఆదేశించారు. బుదవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఆసుపత్రుల నిర్వాహణపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఆసుపత్రిలో బెడ్లకు నెంబర్లు, వార్డులకు నెంబర్లు వేసి పేషంట్ల వివరాలను ఆసుపత్రి ముందు బోర్డులపై ప్రదర్శించాలని అన్నారు. ప్రతి ఆసుపత్రిలో త్రాగునీరు, శానిటేషన్, విద్యుత్తు, జనరేటర్లు, ఫ్లంబింగ్, డిజిల్ వాడకం, శివరేజి సంబంధించిన రిజిస్టర్లను నిర్వహించాలని, వాటిని ఆసుపత్రి సూపరింటెంట్లు ప్రతి రోజు లేదా రెండు రోజులకు ఒకసారి తనిఖీ చేయాలని అన్నారు. ఆసుపత్రిలో వార్డులలో ఉన్నలైట్లు, ఫ్యాన్లు ఇతర మరమ్మత్తుల వివరాలను నమోదు చేయాలని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే నిధులు సక్రమంగా వినియోగించాలని, మంజూరైన పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఆసుపత్రిలో రాజీవ్ ఆరోగ్యశ్రీలో నమోదైన జబ్బుల వివరాల లిస్టులను ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీలను ఏర్పాటు చేసి తప్పనిసరిగా సమావేశాలు నిర్వహించాలని అన్నారు. టిబి ఆసుపత్రికి అంబులెన్స్ కోరకు ప్రతిపాదనలు పంపించాల్సిందిగా కోరారు. పేషెంట్లకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని వారిని ఓపికతో పరీక్షించాలని సూచించారు. ఆసుపత్రులలో ఏమైనా సమస్యలు ఉంటే తెలుపవలసిందిగా అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, ఆర్డీవోలు నారాయణ, వెంకటేష్, డిఎంహెచ్వో, డా.లలిత, ఆసుపత్రి సూపరింటెండెంట్లు అధికారులు పాల్గొన్నారు.

# మండల విద్యాధికారుల నియామకాలు చేపట్టాలి

డీటీఎఫ్ రాష్ట్ర పూర్వ కార్యదర్శి కోహెడ చంద్రమౌళి

**మానకొండూర్, ప్రభాతవార్త :** పూర్తిస్థాయిలో మండల విద్యాధికారులు లేకపోవడం వలన విద్య పర్యవేక్షణ లోపించి ప్రభుత్వ విద్య కుంటు పడుతున్నందున మండలానికో మండల విద్యాధికారిని నియమించాలని డీటీఎఫ్ రాష్ట్ర పూర్వ కార్యదర్శి కోహెడ చంద్రమౌళి అన్నారు. డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ మానకొండూర్ మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం మండల పరిధిలోని పాఠశాలలను సందర్శించి డీటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్య క్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా నిలిచిపోయిన పదోన్నతులు, బదిలీలను సమర్థవంతంగా నిర్వ హించిన ప్రభుత్వం అదే తరహాలో మండల విద్యాధికారులను నియమించా లని కోరారు. అదేవిధంగా పెరిగిన ధరలకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం నిర్ణీత గడువులోగా కరువు బత్యం మంజూరు చేస్తున్నందున దానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా నిర్ణీత గడువులోగ కరువు బత్యం మంజూరు చేయాలని ఇప్పటి వరకు నాలుగు విడతల కరువు బత్యం



14.56శాతం రావాల్సిన దానిని వెంటనే మంజూరు చేయాలని కోరారు. దీనితోపాటు పెండింగ్‌లో ఉన్న బిల్లులు సకాలంలో మంజూరు చేయాలని అన్నారు. ఈ సభ్యత్వ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సిహెచ్.రామ్మోహన్, మండల శాఖ అధ్యక్షుడు అమరేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి శంకర్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# గంభీరావుపేటలో భారత్ బంద్ విజయవంతం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



వర్గీకరణకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ గంభీరావుపేట మండల కేంద్రంలో బుధవారం తలపెట్టిన భారత్ బంద్ విజయవంతమయింది. మండల కేంద్రంలోని పలు వ్యాపార వాణిజ్య దుకాణాలతో పాటు ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలలు మూసివేశారు. మాలమహానాడు ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం ఆధ్వర్యంలో బంద్‌కు పిలుపునిచ్చారు. బంద్ పిలుపు అనంతరం మండల కేంద్రంలోని ప్రధాన రహదారిలో మాలమహానాడు నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం, మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పున సమీక్షించాలని డిమాండ్ చేశారు. పరోక్షంగా తీర్పు రావడానికి కృషి చేసిన మోదీ పాలనను ఎక్కడికక్కడ నిలదీస్తామని హెచ్చరించారు. అన్నదమ్ముల ఉన్న తమ మధ్య చిచ్చు పెడుతున్నారని ఆరోపించారు. వర్గీకరణ రద్దు జరిగే వరకు పోరాటాలు కొనసాగిస్తామన్నారు. బంద్‌కు స్వచ్ఛందంగా సహకరించిన ప్రతీ ఒక్కరికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. బంద్ పాటింప చేసిన వారిలో మాలమహానాడు జిల్లా ఉపాధ్యక్షుడు బండ రమేష్, పధాన కార్యదర్శి ఎగదండి స్వామి, మల్యాల రాజువీర్, నల్ల రాజ్‌కుమార్, ఏడబోయిన రాజు, లక్కం బాబు, భార ధనరాజ్, జెల్ల బూదయ్య, ఎగదండి రవి, విష్ణు, దోసల శంకర్, సుదర్శన్, నాగరాజు, బాలయ్య, సతీష్, ప్రభాకర్, జీడి రమేష్, రాంచంద్రంలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# యువత డ్రగ్స్‌కు బానిస కావద్దు

– మోడల్ స్కూల్ విద్యార్థులకు అవగాహన

తిమ్మాపూర్ సీఐ కర్రె స్వామి:

**తిమ్మాపూర్,ప్రభాతవార్త:** యువత గంజాయి,డ్రగ్స్ మాదకద్రవ్యాలకు బానిసలుగా మారి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేపుకోవద్దని తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ కె.స్వామి సూచించారు.మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో విద్యార్థులకు డ్రగ్స్,మాదక ద్రవ్యాలు,మైనర్‌డ్రైవింగ్‌లపై బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్రెండ్స్ ఒత్తిడి వల్ల లేక సరదా కోసమో అలవాటైన డ్రగ్స్ చివరకు దు:ఖం తోనే అంతమవుతుందని అన్నారు.అంతేకాకుండా అనేక రకాల మానసిక రుగ్మతలకు డ్రగ్స్ కారణమవుతాయని తెలిపారు.ఇలాంటి ప్రమాదకరమైన డ్రగ్స్ జోలికి తమ పిల్లలఉ వెల్లకుండా తల్లిదండ్రుల జాగ్రత్త వహించాలనా



సూచించారు.డ్రగ్స్ వాడటం లేదా అమ్మటం చట్టప్రకారం నేరమని నార్కోటిక్స్ డ్రగ్స్ అండ్ సైకో ట్రాఫిక్ సబ్ స్టాన్స్ యాక్ట్1985ప్రకారం శిక్షర్హులు అవు తారని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ అదిత్య,హెడ్ కానిస్టేబుల్ గంగరాజు బ్లూ కోర్టు సిబ్బంది మల్లికార్జున్,సురేష్ ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ తినుబండారాల్లో శుభ్రత పాటించాలి

మున్సిపల్ కమిషనర్ మోహన్

**మెటుపల్లి, ఆగస్టు 21, ప్రభాతవార్త :** పట్టణంలో బహిరంగ తినుబండారాలు విక్రయించే వారు శుభ్రత పాటించాలని మున్సిపల్ కమిషనర్ మోహన్ పేర్కొన్నారు. మున్సిపల్ కమిషనర్ ఆదేశాలతో పట్టణంలో రోడ్డు ప్రక్కన ఉన్న పానీపూరి బండ్లపై బుధవారం మున్సిపల్ సిబ్బంది దాడులు నిర్వహించి నాణ్యత ప్రమాణాలు పాటించని వారికి జరిమానా విధించారు. పానీపూరి మాస్టర్ చేతులకు గ్లౌజులు, తలకు టోపి, మాస్క్ తప్పకుండా ధరించి ఉండాలని, ప్లాస్టిక్ కవర్ వాడవద్దని, మినరల్ వాటర్ వాడాలని మున్సిపల్ సిబ్బంది తెలిపారు. నాణ్యత ప్రమాణాలు పాటించకుంటే అపరిశుభ్రంగా ఉన్నచో రోజువారి దాడులు నిర్వహించి జంరిమానా విధించబడునని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సానిటరీ ఇన్స్‌పెక్టర్ రత్నాకర్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజిబ్, నిజాం, నాయక్, అశోక్‌లు పాల్గొన్నారు.



# కౌన్సిలర్ మర్రి పోచయ్యకు నివాళులర్పించిన మున్సిపల్

చైర్‌పర్సన్, అధికారులు

**మెటుపల్లి అర్బన్, ఆగస్టు 21, ప్రభాతవార్త :**మెట్పల్లి మున్సిపల్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రణవేణి సుజాత సత్యనారాయణ అధ్యక్షతన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకొని పాలకవర్గం మరియు ఉద్యోగస్తులు 14వ వార్డు కౌన్సిలర్ గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతూ మరణించినందున రెండు నిమిషాలు మౌనం పాటించి వారి ఫోటోకు పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటిస్తూ నివాళులర్పించినారు. చైర్‌పర్సన్ మాట్లాడుతూ ఆయన చేసిన సేవలను కొనియాడారు ఆయన చేపల మార్కెట్ కట్టించడానికి ఎంతో కృషి చేసినారు. ఆయన మా నుండి దూరం అవడం చాలా బాధాకరంగా ఉందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చంద్రశేఖరరావు మునన్సిపల్ కమిషనర్ టి. మోహన్ డిఈ నాగేశ్వరరావు కౌన్సిలర్స్ ఆప్షన్ మెంబర్స్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# చొప్పదండి వార్త



## సీఎం సహాయ చెక్కులు పంపిణీ

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామానికి చెందిన పండుగ నర్సయ్యకు సీఎం సహాయ నిధుల నుండి రూ. 40వేల చెక్కును కాంగ్రెస్ నాయకులు బుధవారం అందచేశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్ ఆధ్వర్యంలో చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రోజుకు 18 గంటలు పనిచేస్తున్నారన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట బ్లాక్ కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు దోమ్మాట నర్సయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు, సోషల్ మీడియా గౌరి శంకర్ నాయకులు గంగి స్వామి, పిట్ల వెంకటి, ఒరుగంటి నర్సింలు, భాస్కర్, నాంపల్లి, లక్కం బాబు, ఏడబోయిన ప్రభాకర్, వెంకటేష్, శెరిపల్లి శేఖర్ లక్ష్మణ్, అంబటి నవీన్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# అర్హులైన రైతులందరికి రుణమాఫీ అమలు చేయాలి

నాస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు



**గంభీరావుపేట, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన రైతులందరికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో కార్యచరణ సిద్ధం చేసి రుణమాఫీ అమలు చేయాలని నాస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు కోరారు. బుధవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. మూడు విడుతలుగా ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీలో సగానికి పైగా రైతులు తమ రుణాలు మాఫీ జరుగలేదని బ్యాంక్‌లు, సహకార సంఘాలు, రైతు వేదికల చుట్టు తిరుగుతున్నారని తెలిపారు. రైతుల ఓటు ద్వారానే ప్రభుత్వాలు ఏర్పడుతాయని అర్హులైన రైతులకు రుణమాఫీ జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన పోరాటం చేస్తుందన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మాఫీ జరిపినట్లుగా కాకుండా, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా షరతులు విధించి రైతుల రుణాలు మాఫీ చేయకపోవడంతో రైతులంతా ఆందోళన చెందుతున్నారన్నారు. అర్హులైన ప్రతీ రైతుకు రుణమాఫీ అమలు చేయాలని పేర్కొన్నారు.

# మాల మహానాడు ఆధ్వర్యంలో మల్యాల బంద్



**మల్యాల, ప్రభాత వార్త:** ఎస్‌సి వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా భారత్ బంద్ కు ఇచ్చిన పిలుపుమేరకు బుధవారం మాల మహానాడు ఆధ్వర్యంలో మల్యాల మండల కేంద్రంలో బంద్ నిర్వ హించారు. ఈ సందర్భంగా మండలమాల మహానాడు అధ్యక్షులు జవాజి శంకర్ ఆధ్వర్యంలో వివిధ వ్యాపార సంస్థలను బంద్ పాటించ వలసిందిగా కోరుతూ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు నక్క సత్యం, సతీష్, భూమేష్, చుక్కయ్య, రాజలింగం, స్వామి పాల్గొన్నారు.

## అల్లీపూర్ గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్

రాయికల్, ప్రభాతవార్త

మండలంలోని అల్లీపూర్ గ్రామంలోని మహాత్మ జ్యోతిబాపూలే



పాఠశాలను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ గురుకుల పాఠశాలను సందర్శించి, పలు సూచనలిచ్చారు. విద్యాప్రమాణాలు, మౌళిక సదుపాయాల గురించి విద్యార్థులతో మాట్లాడారు. ఆయన వెంట ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్, జేసీబీ యాజమానులతో సమావేశం

రాయికల్, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని తహాశీల్దార్ కార్యాలయంలో ఇసుక ట్రాక్టర్ల, జేసీబీల యాజమానులతో సాండ్ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ



సందర్భంగా తహాశీల్దార్ మాట్లాడుతూ మండల కేంద్రంలోని పలు ఇసుక రీచ్‌లో నుండి ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారని ఆరోపణలు రావడంతో వారిపై కఠిన చర్యలు తీసుకుంటూ జిలా కలెక్టర్ ఆదేశాల మేరకు మన ఇసుక వాహనం యాప్ ద్వారా అప్లికేషన్ చేసుకొని ఇసుక రవాణా చేసుకోవాలని సూచించారు. అక్రమంగా ఇసుక రవాణా చేసి పట్టుబడితే మొదటి సారి రూ. 25వేలు, టిప్పర్ల ద్వారా ఇసుక రవాణా చేస్తే రూ. 1లక్ష, జేసీబీలు పట్టుబడితే రూ. 2లక్షలు జరిమానా విధిస్తామని హెచ్చరించారు. ట్రాక్టర్లు, టిప్పర్లు రెండవ సారి ఇసుక రవాణా చేసి దొరికితే వాహనం సీజ్ చేస్తామని తెలిపారు. మండలంలోని ఇటిక్యాల, జగన్నాథ్‌పూర్ గ్రామాల్లోని ఇసుక రీచ్‌లలో ఇసుక లభ్యత లేనందున సంబంధిత మైనింగ్ అధికారులకు వేరే చోట ఇసుక లభ్యత ఉన్న ప్రదేశాలను గుర్తించాలని ప్రభుతా ్వనికి తెలియజేయాలని కోరారు.

## బీజేవైయం రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా మహేష్

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

పట్టణానికి చెందిన సాడిగె మహేష్‌ను బీజేవైయం రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు చేవెళ్ల మహేందర్ ప్రకటించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీలో సామాన్య కార్యకర్తగా ఉంటూ పార్టీ ఆదేశాల మేరకు ఎలాంటి బాధ్యులు అప్పజెప్పిన ఎన్ని ఇబ్బందులు ఎదురైనా అహర్నిశలు కష్టపడినందుకు నన్ను గురించి గతంలో ఏబీవీపీ కార్యకర్తగా, బీజేవైయం పట్టణాధ్యక్షునిగా, జిల్లా బీజేవైయం కార్యదర్శిగా ఇలా అన్ని బాధ్యతలు ఇచ్చిన సవ్యంగా తన కర్తవ్యాన్ని నెరవేరుస్తూ పార్టీకి ఎలాంటి మచ్చ రాకుండా బాధ్యతలు నెరవేర్చినందుకు రాష్ట్ర పార్టీ గుర్తించి నాయకులు బీజేవైయం రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా నియమించినందుకు పార్టీకి మున్నుందు ఇంకా కష్టపడి తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారం ఏర్పడే వరకు పార్టీని ఇంకా బలోపేతానికి కృషి చేస్తామన్నారు.



## ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు వినతి

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త

కెనరా బ్యాంక్, యూనియన్ బ్యాంక్‌లో రుణాలు తీసుకున్న రైతులకు సాంకేతిక కారణాలతో రుణమాఫీ కాలేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి



తీసుకెళ్లి రుణమాఫీ జరిగే విధంగా చూడాలని రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావుతో కలిసి ఎమె ్మల్యే ఆది శ్రీనివాస్‌కు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్‌రెడ్డి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ సీయం రేవంత్‌రెడ్డికి వివరించి, రైతులకు మాఫీ వచ్చే విధంగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి అధ్యక్షుడు జెట్టి లింగం, దిలీప్‌గౌడ్, అలూ ్లరి సుకుమార్‌రెడ్డి, జీవన్‌రెడ్డి, శ్రీధర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు

## సీనియర్ సిటిజన్స్ డిమాండ్లను పరిష్కరించాలి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సీనియర్ సిటిజన్ల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ డిమాండ్ చేశారు. డివిజన్ సీనియర్



సిటిజన్స్ అసోసియేషన్ డివిజన్ కార్యాలయంలో జాతీయ వృద్ధుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ సీనియర్ సిటిజన్స్ కోసం కేంద్రంలో ప్రత్యేక సంక్షేమ శాఖ ఏర్పాటు చేయాలని, తల్లిదం డ్రుల, వృద్ధుల పోషణ చట్టం సవరణ బిల్లు 2019ని పార్లమెంట్‌లో పెట్టి అమోదింపజేయాలని, రైల్వేలో సీనియర్ సిటిజన్లకు గతంలో ఇచ్చిన రాయితి పునరుద్ధరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం సీనియర్ సిటిజన్స్ పిలుపు పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు హన్మంత్‌రెడ్డి, నాయకులు పబ్బా శివానందం, రాజ్‌మాన్, లక్ష్మీనారాయణ, సైపొద్దీన్, రాజయ్య, సాబితలి, లక్ష్మీరాజం, గంగారాం, శ్రీరాములు, వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలల పోరాటం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

మాలల జాతీయ ఐక్యవేదిక జాతీయ జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు కోరుట్ల మండల, పట్టణ మాల సంఘాల ఆధ్వర్యంలో కోరుట్ల నియోజకవర్గ హెడ్ క్వార్టర్‌లో ఆగష్టు 1న సు ప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును రాష్ట్రలు వర్గీకరణ చేసుకొనే వెసులుబాటును కల్పిస్తూ ఇచ్చిన తీర్పును నిరసిస్తూ కోర్టు నిర్ణయాలతో రాజకీయ జోక్యంను వ్యతిరేకరిస్తూ భారత్ బంద్ నిర్వహించారు. ఎస్సీ జనాభా ప్రాతిపదికన జనగణన చేసి ఎస్సీ రిజర్వేషన్లు పెంచాలని సుప్రీంకోర్టును కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అంబేడ్కర్ సంఘాల మండలాధ్యక్షుడు భూపెల్లి నాగేష్, సీనియర్ నాయకులు పొట్ట సురేందర్, ఉయ్యాల శోభన్, మాల సంఘం అధ్యక్షుడు కంబ ఆనంద్, దామ సురేష్, పొట్ట దేవదాసు, నిమ్మరాజం, వినయ్, రమేష్, రాజమల్లు, లక్ష్మణ్, మనోజ్, భూమయ్య, నారాయణ, గందం వరుణ్, అశోక్ పాల్గొన్నారు.



# కోరుట్ల వార్త



## ఉత్తమ అవార్డు అందుకున్న కార్యదర్శికి సన్మానం

కోరుట్ల రూరల్,ప్రభాతవార్త:



మండలంలోని మోహన్‌రావుపేట గ్రామ పంచాయతి కార్యదర్శి సరితకు స్వాతంత్ర దినోత్సవం సంధర్భంగా ఉత్తమ అవార్డు అందుకున్నందుకు మాజీ సర్పంచ్ సరికెల్ల మల్లారెడ్డి సన్మానించారు. ఈ కార్యక్రమంలో అర్మూరి శేఖర్, పూదరి నర్సయ్య, సరికెల్ల సోంబాబు, రాజేశం, రవి, సురేష్, రాజు, అశావర్కర్లు, గ్రామ పంచాయతి సిబ్బంది పాల్గొన్నారు.

## అమ్మ పేరు మీద ఒక మొక్క నాటుదాం.... చెట్టును కాపాడుదాం

### -- ఎంపిడివో బాబు

కమలాపూర్, ప్రభాత వార్త:

అమ్మ పేరు మీద ఒక మొక్కను నాటుదాం.... చెట్టును కాపాడుదాం అని ఎంపిడివో గుండె బాబు పిలుపునిచ్చారు. కమలాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు అధ్యక్షతన సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గ్రామాల్లో పలు



అభివృద్ధి పనులపై చర్చించారు. ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 22, 2024 న ప్రతి ఒక్కరు అమ్మ పేరు మీదుగా ఒక మొక్కను నాటాలని, చెట్టును కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించాలని గ్రామంలో పంచాయతీ కార్యదర్శులు అందరూ తప్పనిసరిగా అన్ని శాఖల గ్రామస్థాయి అధికారులు, మహిళా సంఘాలు, రాజకీయ నాయకులు, ప్రజలు, ఎన్‌జీవోలు అందరిని కూడా సమైక్యం చేసుకోని ఒక ప్రత్యేక ప్రదేశంలో మొక్కలు అమ్మ పేరు మీదుగా నాటించే ఏర్పాట్లు చేయాలని సూచించారు. అదే విధంగా ఉపాధీ హామీ పథకంలో ప్రతి ఇంటికి ఇంకుడు గుంత నిర్మాణం జరుగునట్లు చూడాలని, గ్రామంలోని రైతులకు పండ్ల తోటల పెంపకంపై అవగాహన కల్పించాలని, పంచాయతీ కార్యదర్శులు అందరూ కూడా శానిటేషన్, పన్ను వసూలు, మంచినీటి సరఫరా మొదలైన అంశాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి సిహెచ్ రవి, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధీ హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రశాంతంగా సంపూర్ణ బంద్

### సహకరించిన అన్ని వర్గాల ప్రజలు

*బీర్‌పూర్,ప్రభాతవార్త :*

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి భారత్ బంద్ పిలుపు మేరకు అన్ని వర్గాల వ్యాపార,విద్యా



సంస్థలను ప్రజలు స్వచ్ఛందంగా బంద్ చేసి భారత్ బంద్‌కు సహకరించారు.అదే విధంగా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జెఎసి కమిటీ సభ్యులు ఇందిరానగర్‌లోని డా.బ్రదర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి బీర్‌పూర్ మండలంలోని అన్ని గ్రామాలలో బైక్ ర్యాలీ నిర్వహించి,అనంతరం బీర్‌పూర్ మండల ఎంఈవోకు వినతిపత్రం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సదాల అశోక్,ఉయ్యాల కిషన్,ఉయ్యాల స్వామి,దూట దామోదర్,బేత్తపు శేఖర్,ఉయ్యాల రాజశేఖర్,దావతి వెంకటేష్,బేత్తపు రమేష్,మైన రాజు,బేర అశోక్,మేసు ఏసుదాసు, రవి,సరదా,ఏసు ఎలీషా,రమేష్, అనిల్,రాజ్‌కుమార్,రాజేందర్, వినోద్, సతీష్,రామన్న,తదితరులు పాల్గొన్నారు.

## మౌమితకు న్యాయం చేయాలి

### టిఎంసి ప్రభుత్వాన్ని రద్దు చేయాలి

### ఎబివిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేష్

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*

పశ్చిమ బెంగాల్‌లోని కలకత్తా ఆర్జీ కర్ మెడికల్ కళాశాలలో పీజీ ద్వితీయ సంవత్సరం చదివే ట్రైనీ జూనియర్ డాక్టర్ మౌమితపై జరిగిన అత్యాచారానికి నిరసనగా ఎబివిపి జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో స్థానిక పాత



బస్టాండ్ చౌరస్తా వద్ద దగ్గర ప్లకార్డులతో మంగళవారం ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్‌లో మౌమిత ట్రైనింగ్ డాక్టర్ మీద హత్యాచారం జరిగి పదిరోజులు గడుస్తున్న అక్కడ ఉన్న టిఎంసి రాష్ట్ర ప్రభుత్వం కనీసం స్పందించకపోవడం బాధాకరమని దోషులను కాపాడుతూ సాక్షాలను కప్పిపుచ్చుతున్నారని,ఈ సంఘటనపై అధికారులు అలసత్వం,మహిళలపైన ఉన్న చిత్తశుద్ధి అర్థమవుతుందని,ఇలాంటి చర్యలు మళ్ళీ జరగకుండా చర్యలు తీసుకోవాలని టిఎంసి ప్రభుత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి కుందారపు రాజు,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మడవేణి సునీల్,విష్ణు,విగ్నేష్,పూణీత్,విశాల్,సిద్దు,హర్ష,మనోజ్,చందు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఏడు నెలలుగా జీతాలు లేవు

*జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :*

జగిత్యాల జిల్లాలో ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.గత 7 నెలలుగా జీతాలు అందడం లేదని మరోవైపు పని ఒత్తిడి అధికారుల వేధింపులు ఎక్కువైనట్లు వారు తెలుపుతున్నారు.జీతాలు అందకపోవంతో కుటుంబ పోషణ భారమై పోతుందని జీతాలు రాక మానసికంగా ఇబ్బందులుకు గురవుతున్నామని తెలంగాణ రాష్ట్రంలో అన్ని పంచాయతీ కార్యాలయంలో 1096 మంది ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు ఉండగా జగిత్యాల జిల్లా పంచాయతీ కార్యాలయంలో 28 మంది ఔట్‌సోర్సింగ్ కార్యదర్శులు ఉన్నారు.ప్రభుత్వం ఇకనైనా స్పందించి తమకు రావాల్సిన జీతాలు చెల్లించేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఔట్‌సోర్సింగ్ కార్యదర్శులు వేడుకుంటున్నారు.

## వర్షంతో బురదమయమైన ఒకటో వార్డు రోడ్డు

*జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :*

జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ గ్రామంలో వర్షాల మూలాన



1వ వార్డులోని రోడ్డు వర్షం పడితే అంతా బురదమయం అవుతుంది.దీంతో అటుగా వెళ్లే ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు ఆర్జీలు పెట్టిన పట్టించుకోవడం లేదు.ఎలక్షన్ టైంలో ఓట్లకు తప్ప ప్రజల అవసరాలు తీర్చే నాయకుడే లేదని గ్రామస్తులు వాపోయారు.స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి సిసి రోడ్డు డ్రైనేజీ వార్డు వార్డులో ఏర్పరచాలని స్థానిక ప్రజలు వేడుకుంటున్నారు.

## రుణమాఫీ కాని వారికి తీపి కబురు

*జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :*

తెలంగాణ ప్రభుత్వం రుణమాఫీ కానీ రైతులకు తీపిక కబురు చెప్పింది



రైతులు చేపట్టిన ఆందోళన దృశ్య రుణమాఫీ కాని రైతుల కోసం రేవంత్ సర్కార్ చర్యలు చేపట్టింది.అన్ని మండలాల్లో ప్రత్యేక నోడల్ అధికారుల నియామకం చేపట్టినట్లు బుధవారం రోజు నుండి తెలంగాణలోని అన్ని మండల వ్యవసాయ అధికారి ఆఫీసు నందు ప్రత్యేక నోడల్ అధికారికి రైతు వేదికల్లో పిర్యాదులు స్వీకరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసింది.రైతులు తమకు సంబంధించిన అన్ని డాక్యుమెంట్లలో ప్రత్యేక అధికారినికి అందజేయాలని తెలియజేసింది.

## జీతాలు విడుదల చేయాలని కార్మికుల నిరసన

*ఇబ్రహీంపట్నం, ఆగస్టు 21, ప్రభాతవార్త*

ఇబ్రహీంపట్నం మండలంలోని డబ్బా గ్రామ శివారులో ఉన్న మిషన్ భగీరథ వాటర్ గ్రిడ్‌లో పనిచేసున్న కార్మికులకు జీతాలు రావడం లేదని బుధవారం పంప్ హౌస్ ముందు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ భద్రత కల్పించాలని పెండింగ్‌లో ఉన్న ఆరు నెలల జీతాలు చెల్లించాలని కోరారు. వెంటనే జీతాలు చెల్లించకుంటే మోటార్లు ఆఫ్ చేస్తామని ప్రకటించారు.




# జగిత్యాల వార్త



## తెలంగాణ పంచాయతీ ఎన్నికల తాజా సమాచారం

*జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :*

తెలంగాణలో పంచాయతీ ఎన్నికలపై ప్రభుత్వం కసరత్తు




ప్రారంభించింది.తాజా సమాచారం ప్రకారం ఓటరు జాబితా తయారీకి రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది.సెప్టెంబర్ 6న వార్డుల వారీగా ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించి జాబితాపై సెప్టెంబర్ 7 నుంచి 13 వరకు అభ్యంతరాల స్వీకరణ చేపడుతారు.9,10 తేదీల్లో స్థానిక రాజకీయ పార్టీల నుంచి సలహాలు సూచనలను స్వీకరించి సెప్టెంబర్ 21న వార్డుల వారీగా తుది జాబితా ప్రచురిస్తారు.ఈ మేరకు ఓటరు జాబితా తయారీపై ఈనెల 29న కలెక్టర్లతో ఎస్ఈసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నారు.

## దేవాలయ భూములు పరిశీలన

### అక్రమంగా వ్యాపారాలు చేస్తే కఠిన చర్యలు

### దేవాదాయ శాఖ ఉమ్మడి జిల్లా సహాయ కమిషనర్ సుప్రియ

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

దేవదాయశాఖ భూములలో అక్రమంగా షెడ్లు వేసి వ్యాపారాలు చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని దేవాదాయ శాఖ ఉమ్మడి జిల్లా సహాయ కమిషనర్ సుప్రియ పేర్కొన్నారు.సహాయ కమిషనర్ దేవాదాయ శాఖ కరీంనగర్ జిల్లా సూచనల మేరకు శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం వాణినగర్ జగిత్యాల సర్వేనెంబర్ 171 నందు ఎక్సిబిషన్‌కు టెండర్ ఇవ్వగా పట్టణంకు చెందిన వివిధ వాహనాదారులు మున్సిపాలిటీ యొక్క కాలువ మూసి ఇష్టారాజ్యానా వాహనాలు పార్కింగ్ చేస్తూ దేవాలయ ఎగ్జిబిషన్ టెండర్ దారులను ఇబ్బంది పెడుతున్న సందర్భంలో అట్టి వాహనాలను పార్కింగ్ చేయకుండా వారందరితో మాట్లాడి,అక్కడ పెట్టకుండా ఉండేటట్లు కందకం జెసిబి ద్వారా తీపించడం జరిగింది.అదే కాకుండా ఈ స్థలంలో ఉన్న చిన్నచిన్న టేలలను దాదాపు 05 తొలగించడం జరిగింది.వీటితో పాటుగా ప్రభుత్వ వైద్య కళాశాలలోని వర్షపునీరు దేవాలయ భూమిలోకి రావడం వలన ఈ భూమి మొత్తం చిత్తడిగా మారిపోయినందున దేవాలయ భూములోకి రాకుండా కందకం తవ్వించడం జరిగింది.ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఉమ్మడి కరీంనగర్‌జిల్లా సహాయ కమిషనర్ నాయన సుప్రియ జగిత్యాల డివిజన్ పరిశీలకులు రాజమౌళి,దేవాలయ ఈవో వామన్,కాంతరెడ్డి ఈవో,సహాయ కమిషనర్ కార్యాలయ సిబ్బంది తేజ,దేవాలయ సిబ్బంది రవీంధర్,భార్గవ్,రజినికాంత్,లక్ష్మీరాజం తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించాలి

## జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

*మెటుపల్లి, ఆగష్టు 21, ప్రభాతవార్త :*

గురుకుల పాఠశాలలో విద్యార్థుల విద్యతో పాటు ఆరోగ్యం పట్ల ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలని నిర్లక్ష్యం వహిస్తూ చర్యలు



తీసుకుంటామని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పేర్కొన్నారు. మెటుపల్లి మండలం పెద్దాపూర్ గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ గురుకుల




పాఠశాల గదులను, పరిసరాలను, ఆవరణను సందర్శించి, విద్యార్థుల స్థితిగతులను, వారికి కలల్పిస్తున్న వసతులను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా విద్యా ప్రమాణాలు, మౌళిక సదుపాయాల గురించి విద్యార్థులతో మాట్లాడారు ఇందులో భాగంగా గురుకుల పాఠశాలకు కాంపౌండ్ వాల్, టాయిలెట్లకు డోర్‌లను మెస్ డోర్స్, తదితర మరమ్మత్తులను చేయించాలని అధికారులకు సూచించారు. ప్రిన్సిపాల్‌తో పాటు ఉపాధ్యాయులు విద్యార్థుల విద్యా, ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు. కలెకస్టర్ వెంట మెటుపల్లి ఆర్డీవో శ్రీనివాస్, జిల్లా సంక్షేమ అధికారి నరేష్, బిసి వెల్ఫేర్ ఆఫీసర్ ఎల్. సాయిబాబా, గురుకుల పాఠశాల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.చీ

# ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకయ్యను సన్మానించిన శ్రీనివాస్

*మెటుపల్లి అర్బన్, ఆగష్టు 21, ప్రభాతవార్త :*

మెట్పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఫుల్ అడిషనల్ చార్జి ప్రిన్సిపాల్‌గా నియమితులైన కె.వెంకయ్య బుధవారం జ్ఞానోదయ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ వల్లెందుల శ్రీనివాస్, ప్రిన్సిపాల్ కెవి సంతోష్, వైస్ ప్రిన్సిపాల్ రాజు మర్యాదపూర్వకంగా ఆయనను కలిసి ఘనంగా శాలువాతో సన్మానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అన్ని సబ్జెక్టులలో అధ్యాపకులచే బోధిస్తూ నాణ్యమైన విద్యను అందిస్తూ క్రమశిక్షణతో పాటు ఉత్తీర్ణశాతం పెంచుతానని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ కళాశాల అధ్యాపకలు దేవన్న, మనోజ్, శ్రీకాంత్, అంజయ్య పాల్గొన్నారు.



# మెటుపల్లి సిఐకి సన్మానం

*మెటుపల్లి, ఆగష్టు 21, ప్రభాతవార్త :*

మెటుపల్లి సిఐ నిరంజన్ రెడ్డి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జిల్లా



కేంద్రంలో ప్రసంశపత్రం అందుకోగా జగ్గసాగర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం సిఐ నిరంజన్‌రెడ్డిని పట్టణంలోని పోలీస్ సర్కిల్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు పిడుగు తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బండి ప్రశాంత్, కోరం నవీన్, డబ్బా రాజేందర్ రెడ్డి, బొమ్మెన భూమాచారి, వంగల రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు తమ ఆశయాలను నెరవేర్చుకోవాలి

## -- మాజీ ఎంపి కెప్టెన్ లక్ష్మి కాంతారావు

*జమ్మికుంట(హుజురాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త:*

కళాశాలలో చేరిన విద్యార్థులు తమ ఆశయాన్ని పూర్తి చేసుకోవాలని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్, మాజీ రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ వి. లక్ష్మి కాంతారావు అన్నారు. బుధవారం హుజురాబాద్ మండలం సింగాపూర్ కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సర విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 10వ తరగతి, ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థ లాగా కాకుండా ఇంజనీరింగ్ విద్యలో విద్యార్థికి ఎక్కువ స్వేచ్ఛ ఉంటుందని, సమాజానికి, విద్యార్థికి ఒక సంబంధం ఏర్పడుతుందని, సమాజంలో ఉన్న సమస్యలను విద్యార్థులు సాంకేతిక పరంగా పరిష్కరించేందుకు గొప్ప అవకాశాన్ని కల్పిస్తుందన్నారు. ముఖ్యంగా ప్రతి పది మంది విద్యార్థులకు ఒక కౌన్సిలర్ అధ్యాపకుడు ఉంటాడని, అతని వద్ద విద్యార్థికి సంబంధించిన సమాచారం మొత్తం ఉంటుందని అన్నారు. విద్యార్థి నాలుగు సంవత్సరములు శ్రద్ధగా చదివినచో అతని యొక్క వంద సంవత్సరాల జీవితం సుఖవంతంగా ఉంటుందని, అందువలన విద్యార్థి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని తల్లిదండ్రులు తగిన విధంగా నడుచుకోవాలని, తల్లిదండ్రులతో సమావేశం ఏర్పరిచినప్పుడు తప్పనిసరిగా హాజరుకావాలని అన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు ఖరీదైన మొబైల్స్ కొనివ్వరాదని, కేవలం చదువు కోసం మాత్రమే ఉపయోగించాలని ఉద్బోధించారు. తల్లిదండ్రులు విద్యార్థుల ప్రయత్నంలో ఎలాంటి లోపం ఉండరాదని అన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ కె. శంకర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తూ కళాశాల యొక్క నియమ నిబంధనలను, కళాశాలలో ఉన్న వివిధ ప్రయోగశాలలు, లైబ్రెరీ, స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ల గురించి వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. ఈశ్వరయ్య మాట్లాడుతూ.... ఓరియంటేషన్ ప్రోగ్రాం అనేది తల్లిదండ్రులకు, విద్యార్థులకు మంచి సమాచారం ఇవ్వడానికి ఉద్దేశించిందని, విద్యార్థులు మంచిగా చదవాలని, విద్యార్థులు వివరిస్తున్న విషయాలను తల్లిదండ్రులు గమనించాలని, వాటికి అనుగుణంగా వ్యవహరించాలని, కళాశాలకు అప్పుడప్పుడు తప్పనిసరిగా రావాలని అన్నారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి. ఇంద్రనీల్ మాట్లాడుతూ... కళాశాలలో ఉన్న ఎన్‌సిసి, నేషనల్ క్యాండిటేడ్ క్రాఫ్ట్స్, ఎన్ఎస్ఎస్, నేషనల్ సర్వీస్ స్కీమ్ లు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల రిజిస్ట్రార్, హ్యుమానిటి సైన్స్ విభాగాధిపతి డాక్టర్ వి. రాజేశ్వర్ రావు, ఉపాధీ శిక్షణ అధికారిని డాక్టర్ కె. విజయ లక్ష్మి, హుజురాబాద్ క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.



## మెట్‌పల్లి వార్త



ఇబ్రహీంపట్నం, మల్లాపూర్

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

*శంకరపట్నం, ప్రభాత వార్త:*

శంకరపట్నం మండలంలోని కరీంనగర్ - వరంగల్ రహదారి పై బుధవారం రోడ్డు ప్రమాదం జరిగింది. కాగా ఈ రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలైనట్లు గ్రామస్థులు తెలిపారు. కేశవపట్నం శివారులోని ఆల్ఫనేబుల్ ఇంగ్లీష్ మీడియం వద్ద ఆముదాలపల్లి గ్రామానికి చెందిన ఆకునూరి తిరుపతి రెడ్డికి ద్విచక్ర వాహనం పై వస్తుండగా ఓ కారు ఢీకొట్టడంతో తీవ్ర గాయాలైనట్లు, వెంటనే చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లు సాక్షులు తెలిపారు.

# ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు రాఖీ కట్టిన తోట లహరి

*వేములవాడ టౌన్, ప్రభాత వార్త:*

హైదరాబాద్ సచివాలయంలో ప్రజాభివృద్ధి కార్యక్రమాలతో పాటు రాజీవ్ గాంధీ జయంతి వేడుకలలో పాల్గొని అనంతరం నియోజకవర్గానికి విచ్చేసిన వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి ఎప్పటి లాగే రాఖీ కట్టి మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. అన్నపూర్ణ స్వచ్ఛంధ సేవా సంస్థ నిర్వాహకులు తోట లహరి అన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... రానున్న రోజుల్లో ప్రజా ఆశీర్వాదంతో పాటు దైవ అనుగ్రహంతో ఆది శ్రీనివాస్ మరింత ఉన్నత పదవులు పొందాలని శ్రీ వేములవాడ రాజరాజేశ్వర స్వామిని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఆమె అన్నారు.



# రైతు రుణమాఫీ హామీలను నెరవేర్చాలని బిజెపి డిమాండ్

*కమలాపూర్, ప్రభాత వార్త:*

రాష్ట్ర ప్రభుత్వం రైతు వ్యతిరేకి అని బిజెపి మండల అధ్యక్షులు కట్కూరి అశోక్ రెడ్డి విమర్శించారు. కమలాపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో రైతులకు అనేక రకాల హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక వాటిని పూర్తిగా విస్మరించడం జరిగిందని దుయ్యాబట్టారు. రుణమాఫీ విషయంలో ఆంక్షలు విధించి పూర్తిగా చేయలేదని విమర్శించారు. అలాగే రైతు భరోసాను త్వరగా అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బండి కోటేశ్వర్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు పెండ్యాల ప్రభాకర్ రెడ్డి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి భూపతి ప్రవీణ్, మాజీ ఎంపిటిసి బండారి సుధాకర్, మాజీ సర్పంచ్ చెరిపల్లి రతన్ కుమార్, సింగిల్ విండో డైరెక్టర్ మౌటం రమేష్ బాబు, మండల కార్యదర్శి బైరి రాజేష్, బిజెవైఎం మండల అధ్యక్షులు పుస్కూరి రాంబాబు, ప్రధాన కార్యదర్శి బూర కుమారస్వామి, సీనియర్ నాయకులు మేడిపల్లి రాజు, సుందరయ్య, కనుకుంట్ల బ్రహ్మాచారి, పాక కుమార్ స్వామి, నద్దునూరి సదానందం, నరిగ ఓదెలు, మోర ఐలయ్య, బండి పవన్ కుమార్, వడికారి రాకేష్, బండి రమేష్, పైడిపాల అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# రాఖీ పండుగను అడ్డుకున్న ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలి

### - గురుకుల పాఠశాల ముందు ఎబివిపి నాయకుల ధర్నా

*తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.*

రాఖీ పండుగను అడ్డుకున్న ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలని తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లి గురుకుల సాంఘిక సంక్షేమ పాఠశాల ముందు ఎబివిపి నాయకులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ అక్కేం నాగరాజు మాట్లాడుతూ రాఖీ పండుగ సందర్భంగా



హాస్టళ్లకు వచ్చిన విద్యార్థినీల అన్నదమ్ములను రాఖీ కట్టనివ్వకుండా అనుమతి ఇవ్వకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఎంత బతిమిలాడిన పిల్లలను పంపించకుండా ప్రధాన ద్వారానికి తాళం వేసి ఇబ్బందులకు గురి చేశారని తెలిపారు. దీంతో చేసేదేమీ లేక విద్యార్థినీలు కిటికిల నుంచి తమ అన్నదమ్ములకు రాఖీలు కట్టడం జరిగిందని పేర్కొన్నారు. కావాలని ప్రిన్సిపల్ హిందూ విద్యార్థుల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరించారని మండిపడ్డారు. తెలంగాణలో ఎక్కడ లేని విధంగా ఇక్కడ నిబంధనలు పెట్టడం విద్యార్థులను రాఖీ పండుగ చేసుకోనివ్వకుండా అడ్డుకున్నారని అన్నారు. ఈ సంఘటనపై జిల్లా కలెక్టర్ స్పందించి ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలని కోరడం జరిగిందని తెలిపారు. లేదంటే జిల్లా వ్యాప్తంగా అనేక విద్యార్థి ఉద్యమాలు తీవ్ర తరం చేస్తామని హెచ్చరించారు. రాబోయే పండుగలకు ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వం ఇచ్చిన సెలవుల ప్రకారం విద్యార్థులను ఇంటికి పంపించాలని డిమాండ్ చేశారు. అక్కడికి చేరుకున్న పోలీసులు వారికి సర్ది చెప్పిన వినకపోవడంతో వారిని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో విభాగ్ ఫోరం కన్వీనర్ సామనపల్లి ప్రశాంత్, రాజు, శ్రీనివాస్, ధనుష్, పవన్, విష్ణు, రవీందర్, శివ సాయి తదితరులున్నారు.

# తంగళ్ళపల్లిలో ఎస్సీ వర్గీకరణ బంద్ ప్రశాంతం

### - దళితుల మధ్య చిచ్చు పెట్టేందుకే ఎస్సీ వర్గీకరణ

*తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.*

ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ ఇచ్చిన దేశ బంద్ తంగళ్ళపల్లి మండలంలో ప్రశాంతంగా కొనసాగింది. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు బంద్‌కు సహకరించాలని వాణిజ్య, వ్యాపార, విద్యా సంస్థలతోపాటు హోటల్ నిర్వహకులను ఇతర యాజమానులను కోరారు. దీంతో బుధవారం ఉదయం నుంచి దుకాణాలు, పలు వ్యాపార సంస్థలు మూసివేసి బంద్‌కు సహకరించారు. మాల మహానాడు నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, సిరిసిల్ల-సిద్ధపేట ప్రధాన రహదారిపై ధర్నా చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాల మహానాడు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు లింగాల జలంధర్ మాట్లాడుతూ కేవలం దళితుల మధ్య చిచ్చు రేపడం కోసమే వర్గీకరణ బిల్లును ఆమోదించారని వెల్లడించారు. రిజర్వేషన్ల ప్రతిపాదికన ప్రకారమే వర్గీకరణ చేయాలి తప్ప కేంద్ర ప్రభుత్వం తమకు అనుకూలంగా ఉన్న వ్యక్తుల కోసమే ఇట్టి వర్గీకరణ చేపట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో మాలలు, మాలల ఉప కులాలు రోడ్డున పడే ప్రమాదం ఉందని వెల్లడించారు. తక్షణహే ఎస్సీ వర్గీకరణ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దేశ వ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఒక్క రోజు బంద్‌కు సహకరించిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మాల మహానాడు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ వృద్ధాశ్రమంలో న్యాయ విజ్ఞాన సదస్సు

### - చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

### - సీనియర్ సివిల్ జడ్జి రాధిక జైస్వాల్

*తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.*

చట్టాలపై ప్రతీ ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని, న్యాయపరమైన సమస్యలుంటే తెలియజేయాలని సీనియర్ సివిల్ జడ్జి రాధిక జైస్వాల్



అన్నారు. ఈ మేరకు తంగళ్ళపల్లి మండలం మండేపల్లిలోని ప్రభుత్వ వయో వృద్ధాశ్రమంలో వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించగా, సీనియర్ సివిల్ జడ్జి రాధిక జైస్వాల్




పాల్గొని వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమంలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వృద్ధుల ఆరోగ్యంపై ఆరా తీశారు. పరిసరాలను పరిశీలించి కోర్టు పరమైన సమస్యలుంటే తెలియజేయాలని, వృద్ధులకు సీనియర్ సివిల్ జడ్జి రాధిక జైస్వాల్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్ లక్ష్మీరాజం, పిపి పెంట శ్రీనివాస్, లీగల్ ఎడ్ డిప్యూటీ డిఫెన్స్ కౌన్సెల్ మెంబర్ మల్లేశం యాదవ్, లోక్ అదాలత్ మెంబర్‌లు ఆడేపు వేణు, చింతోజు భాస్కర్ తదితరులున్నారు.

# జిల్లా పరిషత్ హైస్కూల్‌ను తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారి రమేష్

*సిరిసిల్ల బ్యూరో, ఆగస్టు 21, ప్రభాతవార్త :*

సిరిసిల్ల పట్టణంలోని నెహ్రూనగర్ జిల్లా పరిషత్ హైస్కూల్‌ను జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలకు సంబంధించిన ఉపాధ్యాయుల హాజరు రిజిష్టర్‌ను పరిశీలించారు. అలాగే సెలవులో ఉన్న ఉపాధ్యాయులు సెలవు పెట్టడానికి కారణాలను ప్రధానోపాధ్యాయురాలు బాగ్యరేఖను అడిగి తెలుసుకున్నారు. అలాగే తరగతి గదులలోకి వెళ్ళి విద్యార్థులను వివిధ విషయాలకు సంబందించిన ప్రశ్నలు అడిగి సమాదానాలు రాబట్టారు. విద్యార్థుల పఠనా సామర్థ్యాన్ని విద్యార్థులచే పాఠ్యాంశాల్ని చదివించి పరీక్షించారు. లెక్కలు చేయించడం ద్వారా గణిత సామర్థ్యాన్ని కూడ పరీక్షించారు. మద్యాహ్న బోజనం, బడికి సక్రమంగా రాని విద్యార్థుల కోసం చేపడుతున్న చర్యల గురించి ఉపాధ్యాయులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్టోరల్ అధికారి శైలజ పాల్గొన్నారు.






# సిఎం సహాయ నిధి చెక్కుల పంపణీ...

*సిరిసిల్ల బ్యూరో, ఆగస్టు 21, ప్రభాతవార్త :*

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బిఆర్ఎస్ నాయకుడు దార్ల



సందీప్ అందించారు. బుధవారం సిరిసిల్ల పట్టణంలోని బివై నగర్ వార్డు పరిధిలోని ఇద్దరికి చెక్కులను పంపిణీ చేశారు. ఒరగంటి రాజమణి, 16,500, ఒర్సు రోహిత్ చందర్‌కు 19,500 రూపాయల చెక్కులను అందజేశారు. ఎమ్మెల్యే కెటిఆర్ సహాయంతో 34వ వార్డులో ఈ సిఎం సహాయ నిధి చెక్కులు అందజేసినట్లు సందీప్ తెలిపారు.

# అఖిల భారత యాదవ మహాసభ యువత కార్యవర్గం ఎన్నిక

*పెద్దపల్లి, ప్రభాతవార్త.*

అఖిల భారత యాదవ మహాసభ యువత జిల్లా, నియోజక వర్గ, మండల, స్థాయి కమిటీలను ఎన్నుకున్నట్లు అఖిల భారత యాదవ



మహాసభ జిల్లా అధ్యక్షులు అట్ల సాగర్ యాదవ్ తెలిపారు. యువత జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెత్తుల నాగరాజు యాదవ్, జిల్లా ఉపాధ్యక్షునిగా చిట్టవేన వినీత్ యాదవ్, పెద్దపల్లి నియోజక వర్గ అధ్యక్షులు నర్ల సాయి కృష్ణ యాదవ్, పెద్దపల్లి మండలం యూత్ అధ్యక్షునిగా భక్తుల లింగయ్య యాదవ్, ఉపాధ్యక్షుననిగా రేచవేన సురేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి చెలుకల వెంకటేష్ యాదవ్, పట్టణ అధ్యక్షునిగా వేల్పుల చంద్ర కుమార్ యాదవ్‌లను ఎన్నుకున్నట్లు సాగర్ తెలిపారు. ఈ మేరకు బుధవారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎన్నికైన వారికి నియామక పత్రాలను అందజేశారు. రానున్న రోజుల్లో సంఘం బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మానుక శ్రీనివాస్, నల్ల శ్రీకాంత్, అజయ్, అశోక్, తిరుమలేష్, అనిల్, కల్యాణ్, నరేందర్ తదితరులున్నారు.

# కొవ్వత్తులతో విద్యార్థుల నివాళి

*సుల్తానాబాద్, ప్రభాతవార్త.*

కోల్‌కత్తా వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటనకు నిరసనగా శ్రీవాణి డిగ్రీ, పిజి కళాశాలలో విద్యార్థులు వైద్యురాలి చిత్ర పటానికి పూలమాలలు వేసి కొవ్వత్తులతో నివాళి అర్పించి, శ్రద్ధాంజలి ఘటించారు. హత్యాచార ఘటనను వారు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ బండారి కమలాకర్ మాట్లాడుతూ వైద్యురాలిపై దుర్ఘటనకు పాల్పడిన వారిని చట్టపరంగా కఠినంగా శిక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



# విడుదల చేసిన లేఖ

**కోవర్టుగా మారిన.. దళకమాండర్ రాధను హతమార్చిన మావోయిస్టులు..**

**పోలీసుల కోవర్టు కుట్రలో భాగమై.. విప్లవ ద్రోహిగా మారినందుకు నీల్సో (రాధ)ను హతమార్చాం..**

**మావోయిస్టు ఎవోబి కార్యదర్శి గణేష్..**

*జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*

విప్లవ పార్టీలను, విప్లవోద్యమాన్ని నిర్మూలించడానికి శత్రువు అనుసరిస్తున్న కోవర్టు ఎత్తుగడని తిప్పికొడుదాం.. అంటూ భారత కమ్యూనిస్టు (మావోయిస్టు) ఆంధ్ర-ఒడిస్సా బార్డర్ స్పెషల్ జోన్ కమిటీ కార్యదర్శి గణేష్ బుధవారం పత్రికల విలేకరులకు సుదీర్ఘ లేఖ విడుదల చేసారు. ఆపరేషన్ కగార్‌లో భాగంగానే విప్లవోద్యమ చరిత్రలో శత్రువు పార్టీ నాయకత్వాన్ని ప్రధాన లక్ష్యంగా ఎంచుకుని, కోవర్టు కుట్రల ద్వారా నిర్మూలించాలని గతంలో అనేక ప్రయత్నాలు జరిగాయి. గత కొంత కాలంగా తెలంగాణ, ఎపి, చత్తీస్‌ఘడ్, పోలీస్ ఇంటలిజెన్స్ ఉన్నతాధికారుల నేతృత్వంలో మావోయిస్టు పార్టీని బలహీనపర్చేందుకు పార్టీలో రాజకీయంగా బలహీన పడిన కొందరిని కోవర్టులుగా అర్గనైజ్ చేసుకుని, పార్టీకి భారీ నష్టాన్ని కలగచేయాలని పతక రచన చేయడంతో అప్రమత్తమైన మావోయిస్టు పార్టీ ఈ కుట్రను పసిగట్టి భగ్నం చేసిందని ఎవోబి మావోయిస్టు కార్యదర్శి గణేష్ తన లేఖలో పేర్కొన్నారు. ఈ కోవర్టు కుట్రలో భాగస్వాములైన విప్లవ ద్రోహులను విచారించి, పార్టీ ప్రజల అమోదంతో వారికి తగిన శిక్షలు విధించడం జరిగిందని, అందులో భాగమై విప్లవద్రోహిగా మారిన నీల్సో (బంటి రాధ)ను ప్రజల సమక్షంలో మావోయిస్టు పార్టీ విచారించగా, శత్రువుల కుట్రను ఇందులో తన పాత్రను రాధ అంగీకరించింది. దీనితో ప్రజాకోర్టులో రాధను బుధవారం తెల్లవారుజామున చత్తీస్‌ఘడ్ అటవి ప్రాంతంలో హతమార్చినట్లు మావోయిస్టు పార్టీ తన లేఖలో పేర్కొంది. రాధ హైద్రాబాద్‌లోని బాలానగర్, అంబేద్కర్ నగర్ (న్యూ ఇందిరానగర్)కు చెందిన బంటి బాలయ్య-బాలమ్మ కుమార్తె. ఆమె ఇంటర్మీడియట్ వరకు చదువుకుని, డిఎంఎల్‌టి పూర్తి చేసుకుని, 2018లో విప్లవ రాజకీయాలను విశ్వసించి, తనకు తానుగా స్వచ్ఛందంగా విప్లవోద్యమంలో చేరింది. గడిచిన ఆరు సంవత్సరాల కాలంలో రాధ ఎవోబిలోనే తన విప్లవ కార్యచరణను కొనసాగించింది. పార్టీ సభ్యురాలిగా, జోన్ మిలటరీ ఇన్‌స్పెక్టర్‌గా, నాయకత్వ రక్షణదళం కమాండర్‌గా బాధ్యతలు నిర్వర్తించిందని గణేష్ తన లేఖలో పేర్కొన్నారు. ఈ ఎదుగుదలతో పాటు మొదటి నుండి కొన్ని బలహీనతలను కల్గి రాధ ఉండడం జరిగింది. పెళ్లి, స్త్రీ, పురుష సంబంధాల విషయంలో పార్టీ పద్దతులకు లోబడి ఉండకుండా వ్యక్తిగత స్వేచ్ఛ పేరుతో క్రమశిక్షణ రాహిత్యంగా రాధ వ్యవహరిస్తు వచ్చిందని గణేష్ తన లేఖలో పేర్కొన్నారు. క్రమంగా నిజాయితీగా ఉండకపోవడం, పార్టీని కొన్ని విషయాలలో పక్కదారి పట్టించడం చేస్తూ వస్తుండడంతో, పార్టీ గత మూడు నెలల క్రితం రాధను కమాండర్ బాధ్యతల నుండి సస్పెండ్ చేసినట్లు పేర్కొన్నారు. ఆమె విప్లవాన్ని ఇష్టపడింది.. కోరుకున్నది.. అందుకు అనుగుణంగా తనను తాను తీర్చి మలచుకోవడంలో విఫలమైన ఫలితంగా, చివరకు తన తప్పులను సరిదిద్దే ప్రయత్నం చేయలేక, ఆమె విప్లవ జీవితం రాజకీయ పతనానికి దారి తీసిందని గణేష్ లేఖలో పేర్కొన్నారు.

నీల్సో ఉద్యమంలో చేరిన తర్వాత మొదట పార్టీ నుండి బయటకు తీసుకురావడానికి ఆమె కుటుంబసభ్యులపై పోలీసులు తీవ్రమైన ఒత్తిడి చేసారని, ఈ క్రమంలో రాధ తమ్ముడు సూర్యంకు పోలీసులు ఉద్యోగం, డబ్బులు, విలాసవంతమైన జీవితం ఆశలు చూపగా, పోలీసులకు లొంగిపోయి, వారికి పూర్తిగా సహకరించడానికి సిద్ధపడడంతో సూర్యం ఎజెంట్‌గా మారాడు. అప్పటి నుండి రహస్యంగా పోలీస్ ఇంటలిజెన్స్ విభాగంలో పనిచేస్తు, వారి ప్రోద్బాలంతో తనతో పాటు నిరుద్యోగ, లంపెన్ యువతను కొందరిని ఆర్గనైజ్‌చేయడం ప్రారంభించినట్లు గణేష్ లేఖలో పేర్కొన్నారం. అందులో ప్రీతి, రాజు, సురేష్, రాజుల తో పాటు కలిపి ఒక టీంగా ఏర్పడింది. ఇలా ఏర్పర్చిన మరికొన్ని టీంలతో పార్టీ సానుభూతి పరుల, విప్లవా భిమానుల, ప్రజాసంఘాల కార్యకర్తల కదలికలపై నిఘా పెట్టి, ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలుసుకుంటూ పోలీసులచే దాడులు చేయిస్తున్నారు. అందుకు పోలీసులు వీరికి పెద్ద మొత్తంలో డబ్బులను ఇస్తూ, ప్రోత్సాహిస్తూ వచ్చారు. కొద్ది నెలల క్రితం రాధ ఫోన్ నెంబర్‌కు దొరికించిన పోలీసులు మొదట గతంలో తన సన్నిహిత స్నేహితురాలైన మమత ద్వారా ఫోన్ చేయించి, ఆమెను బలహీనపర్చి ఉద్యమం నుండి బయటకు తీసుకురావాలని ప్రయత్నించారు. అందుకు ఆమె అంగీకరించకపోవడంతో, తర్వాత కుటుంబ సభ్యులను చంపుతామని, జైలులో పెడుతామని బెదిరించి లొంగదీసుకున్నారు. తర్వాత తన తమ్ముడు సూర్యం ద్వారా ఆమెకు ఫోన్ చేయించారు. కుటుంబ ఆర్థిక ఇబ్బందులు, ఘర్షణలు, తల్లి అనారోగ్యం, తన నిరుద్యోగ సమస్యలు ముందుపెట్టి, ఉద్యమం నుండి బయటకు రావడంగానీ, లేక పార్టీలోనే ఉంటూ తాను కోరిన పార్టీ సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఇవ్వడం ద్వారా పై సమస్యలు పరిష్కరం అవుతాయని తమ్ముడు సూర్యం రాధతో మాట్లాడినట్లు మావోయిస్టు నేత తన లేఖలో బహిర్గతం చేసారు. అందుకు ఆమె సిద్ధపడి అప్పటి నుండి తెలంగాణ, చత్తీస్‌ఘడ్ పోలీస్ ఇంటలిజెన్స్ అధికారులతో సంబంధంలో ఉంటూ వారు కోరిన విధంగా నాయకత్వపు పార్టీ కీలక సమాచారాన్ని ఎప్పటికప్పుడు చేరవేస్తూ వచ్చింది. పార్టీ నాయకత్వ నిర్మూలన కోసం, పోలీసులు రూపొందించుకున్న భారీ పథకాన్ని అమలు చేయడానికి పార్టీలో కొంత కాలం నుండి పనిచేస్తున్న కొందరు కోవర్టులతో ఈమెను కలిపి, ఒక టీంగా పనిచేసే విధంగా ఈమెను గైడ్ చేసారు.



సకాలంలో పోలీసుల కుట్రను మావోయిస్టు పార్టీ పరిశీలన, అప్రమత్తత ద్వారా గుర్తించి, విప్లవ ద్రోహులను విచారించి, శత్రువు కుట్రలను విఫలం చేసినట్లు గణేష్ తన లేఖలో వివరించారు. విప్లవ ద్రోహులను పార్టీ ప్రజల ఆమోదంతో కొందరిని పార్టీ నుండి బహిష్కరించగా, మరికొందరికి మరణశిక్ష విధించాలని నిర్ణయించింది. అందులో భాగంగానే నీల్సోపై మరణశిక్ష విధించినట్లు గణేష్ తన లేఖలో పేర్కొన్నారు. దోపిడి వర్గాలు తమ చేతికి మట్టి అంటకుండా ఇలాంటి కుటీల ఎత్తుగడలకు పూనుకుంటున్నారని, కోవర్టు ఎత్తుగడలతో, నాయకత్వ నిర్మూలన లక్ష్యంతో పార్టీలో విప్లవ శ్రేణులలో గందరగోళ పరిస్థితులను, ఆవిశ్వాసాలను కలగచేయడమే కుట్ర దాగి ఉందన్నారు. ఈ ఘటనపై ప్రజలు, విప్లవాభిమానులు అర్దం చేసుకుని, ఈ ద్రోహుల మరణాలకు ప్రభుత్వమే ప్రధాన బాధ్యత వహించాలి.. కుట్రలో భాగం పంచుకున్న కుటుంబ సభ్యులను ప్రజలు గుర్తించాలి. నిరుద్యోగ యువతకు ఉద్యోగం, డబ్బుల ఆశలు చూపి, సంఘ విద్రోహ శక్తులుగా మార్చి, చివరకు వారి ప్రాణాలతో ఆడుకుంటున్న పోలీసుల కుట్రలను ప్రజాస్వామ్యవాదులు గుర్తించాలని ఎవోబి మావోయిస్టు కార్యదర్శి గణేష్ ప్రజలకు తన లేఖ ద్వారా పిలుపునిచ్చారు.

## బిఆర్ఎస్ అసత్య ఆరోపణలు మానుకోవాలి

**రైతులను గందరగోళానికి గురి చేయొద్దు**

**రైతు రుణమాఫీపై ఎలాంటి అపోహాలు పెట్టుకోవద్దు**

**నిబంధన ప్రకారం ప్రతి ఒక్కరికి రుణమాఫీ జరుగుతుంది**

**గతంలో బిఆర్ఎస్‌పార్టీ వడ్డీ మాత్రమే మాఫీ చేసింది**

**రైతులు అధైర్య పడవద్దు**

**ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

రైతు రుణమాఫీ విషయంలో బిఆర్ఎస్ నాయకులు అసత్య ఆరోపణలు చేస్తూ రైతులను గందరగోళానికి గురి చేయవద్దని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా




తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ చేపట్టిందని గతంలో వరంగల్ డిక్లరేషన్‌లో రాహుల్‌గాంధీ ప్రకటించిన విధంగానే రైతురుణమాఫీ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు ఇప్పటికే మొదటి విడతలో 18 వేల కోట్లు, రెండో విడుత, మూడో విడుతలో రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. రైతులు కొంత ఆందోళన చెందుతున్నారని కొన్ని బ్యాంకులు సరియైన రిపోర్టులు పంపించకపోవడంతో కొందరు రైతుల పేర్లు రుణమాఫీలో లేకపోవడం దురదృష్టకరమన్నారు. గతంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టుబడిదారులు అయినా ఆదాని అంబానీలకు బ్యాంకు ద్వారా రుణ విముక్తులు చేశారని కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం సామాన్య రైతులకు రైతు రుణమాఫీ చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. ఆధార్, రేషన్‌లో తప్పులు ఉంటే కొందరికీ రుణమాఫీ కాలేదని వారికిసమయం ఇచ్చి ధరఖాస్తులు చేసుకోమన్నామని వారికి కూడా త్వరలో రుణమాఫీ జరుగుతుందన్నారు. రెండు లక్షల పైన ఉన్న రైతులు మిగితాది చెల్లిస్తే రెండు లక్షల వరకు రుణం ప్రభుత్వం చెల్లిస్తుందని పూర్తిస్థాయిలో రైతు రుణ విముక్తి కావడానికి ఈ పథకం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం గతంలో 10 సంవత్సరాలు లక్ష రుణమాఫీ అంటూ 20 వేల కోట్లు చేస్తామని, 11 వేల కోట్లు మాత్రమే వడ్డీ కొందరికి మాఫీ చేసిందని పేర్కొన్నారు. ఎన్నికల ప్రణాళికలు బిఆర్ఎస్ పార్టీ రుణమాఫీ అంశమే పేర్కొనలేదని కాంగ్రెస్‌పార్టీ అంశాన్ని మేనిఫెస్టోలో పేర్కొని రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. ఇప్పటికీ జిల్లాలో 69 వేల 673 మంది రైతులకు 532 కోట్ల రూపాయలు రుణమాఫీ చేసిందని 3500 మంది రైతులు రుణమాఫీ కాలేదని పిర్యాదులు చేశారని పేర్కొన్నారు. ఒక కుటుంబంలో భర్త గల్ఫ్ దేశంలో ఉన్న బార్యపేరు మీద రుణమాఫీ చేయవచ్చునని పేర్కొన్నారు. బిఆర్ఎస్‌పార్టీ రైతులకు తోడుగా నిలువాలే కానీ మాయమాటలతో రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బండ శంకర్, గాజంగి నందయ్య, రాజేంధర్, రమేష్, గుంటి జగదీశ్వర్, రాజేంధర్‌రెడ్డి, చాంద్‌పాషా, గుండ మధుస్వామి, పాల్గొన్నారు.

## దేవుని కృఫ ఉంటే అన్నీ ఉన్నట్లే : ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

*కోరుట్ల, ప్రభాతవార్త*

పట్టణంలోని అతిపురాతనమైన ఆలయం శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీలక్ష్మీదేవి, విక్షైన ఆంజనేయ నూతన ఉప ఆలయాల ద్వారాపాలక రాజగోపుర, శిఖర విమాన వెంకటేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం కార్యక్రమం బుధవారం నిర్వహించారు. విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జగిత్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు బీర్నంది నరసింహామూర్తి స్వామి వారి శేష వస్త్రాలు కప్పి ఆశీర్వదించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేవుని కృఫ ఉంటే అన్ని పనులు విజయవంతం అవుతాయన్నారు. మాజీ మంత్రి రత్నాకర్‌రావు దేవాదాయ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని, తాను వేములవాడ ఆలయ చైర్మెన్‌గా ఉన్న సమయంలో ఈ ఆలయ అభివృద్ధికి రూ. 4లక్షలు మంజూరీ చేసి ఆలయాన్ని అభివృద్ధి పరిచామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో వెంకటేశ్వర ఆలయ అభివృద్ధికి ఒక రూపాయి కూడా నిధులు మంజూరీ చేయకపోవడమే కాకుండా ఆలయాన్ని పట్టించుకున్న నాధుడే లేకుండా పోయారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నరిసింగరావు, నాయకులు కృష్ణారావు ప్రోత్భలంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి ఆలయ విషయాన్ని తీసుకెళ్లగా వెంటనే నిధులు మంజూరీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, ఆలయ ఈఓ విక్రమ్, మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనీల్, ప్రముఖ వైద్యులు అనూప్‌రావు, పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్, మండలాధ్యక్షుడు కొంతం రాజం, మహిళా అధ్యక్షురాలు మచ్చ కవిత, యూత్ అధ్యక్షుడు ఎలేటి మహిపాల్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సత్యనారాయణ, నాయకులు పుప్పాల ప్రభాకర్ జక్కుల ప్రసాద , ఎంబేరి నాగభూషణం, తిరుమల వసంతగంగాధర్, శీలం జయలక్ష్మీవేణుగోపాల్, పుప్పాల ఉమాదేవి ప్రభాకర్, కోఆప్షన్ సభ్యురాలు రెంజర్ల కళ్యాణి, నాయకులు అన్నం అనీల్, శీలం వేణుగోపాల్, కొత్త సురేష్, ఇందూరి సత్యం, నర్సయ్య, రాజేష్, విజయ్, అశోక్, కిశోర్, శ్రీకాంత్, విజయ్, అర్చకులు శ్రీనివాసచారి, చక్రపాణి మధుసూదనాచార్య, నర్సింహామూర్తి తదితరులు పాల్గొన్నారు.



# రాఖీ పండుగకు ఆర్టీసీకు సమకూరిన అధిక ఆదాయం

### -వివరాలు వెల్లడించిన రీజనల్ మేనేజర్ ఎస్.సుచరిత

కరీంనగర్‌టౌన్, ప్రభాతవార్త :



ఈ నెల 19వ తేదీన జరిగిన రాఖీ పౌర్ణమం పండుగ సందర్భంగా టీజీఎస్ ఆర్టీసీ కరీంనగర్ రీజియన్‌కు మునుపెన్నడూ లేని విధంగా అధిక ఆదాయం సమకూరిందని రీజనల్ మేనేజర్ ఎస్.సుచరిత బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. రీజియన్ వ్యాప్తంగా ఆర్టీసీ బస్సులు 12,18,192ల కిలోమీటర్ల తిరగగా రూ.963.46 లక్షల ఆదాయం సమకూరిందని వెల్లడించారు. మొత్తం ప్రయాణికులు 1709620 మంది ప్రయాణికులు ప్రయాణించగా అందులో 1205396 మహాలక్ష్మీ ప్రయాణికులు పయనించారని చెప్పారు. మా సేవలను ఆదరించి మేము ఇంతటి ఆదాయాన్ని ఆర్జించటలో మాకు సహకరించిన ప్రతి ఒక్క ప్రయాణికుడికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని హర్షం వ్యక్తం చేశారు.

# రాజ్యాధికారం ద్వారానే హక్కుల సాధన

### మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండల కేంద్రంలోని శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ ఆవరణలో గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ జిల్లా ముఖ్యుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జాతీయ అధ్యక్షులు పాపన్న జయంతి నిర్వహణ కమిటి రాష్ట్ర కన్వీనర్ అమరవేణి నర్సాగౌడ్, రాష్ట్ర అధికార ప్రతినిధి పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమరవేణి నర్సాగౌడ్ మాట్లాడుతూ.... కల్లు గీత వృత్తి రక్షణ, కుల ధమాషా ప్రకారం అన్ని రంగాలలో వాట కోసం మోకుదెబ్బ గత 28 సంవత్సరాల నుండి పోరాడుతుందని కల్లు గీత వృత్తి రక్షణ కోసం ఉద్యమించడంతో పాటు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో గౌడ కులస్తులు అధిక సంఖ్యలో పోటీ చేసి గెలవాలని కోరారు. రాజ్యాధికారం సాధనతోనే హక్కుల సాధన సాధ్యం అవుతుందని అన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్ ను పాపన్న 374 వ జయంతి ఉత్సవ కమిటి రాష్ట్ర కన్వీనర్ గా నియమించినందుకు పెద్దపల్లి జిల్లా కమిటి ఆధ్వర్యంలో నర్సాగౌడ్ ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్ ను పెద్దపల్లి జిల్లా ఇంచార్జీగా నియమించారు. మార్క సతీష్ గౌడ్ ను తెలంగాణ గౌడ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జీగా నియమిస్తూ వారిని శాలువాలతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ... మా పైన ఇంత బాధ్యత పెట్టినందుకు మా వంతుగా గౌడ సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని, మా నియామకానికి సహకరించిన జాతీయ అధ్యక్షులు నర్సాగౌడ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్క సదానందం గౌడ్, శ్రీపతి శ్రీనివాస్ గౌడ్, మాచర్ల కొమురయ్య గౌడ్, తోట రాయలింగు గౌడ్, మల్యాల శ్రీనివాస్ గౌడ్, తోట కుమార్ గౌడ్, మార్క రమేష్ గౌడ్, నల్లగోని అనిల్ గౌడ్, నల్లగోని తారక గౌడ్, సిద్ధార్థ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# 30వ వార్డులో సిసి రోడ్డు పనులు ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 30వ వార్డులో స్థానిక కౌన్సిలర్ మద్ది లావణ్య సంపత్ తో కలిసి సిసి రోడ్డు పనులను జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ప్రారంభించారు.



# ప్రశాంత్ పటేల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

### విశేష స్పందన

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం లస్మక్కపల్లి గ్రామంలో అదే గ్రామ యువ నాయకుడు మద్దుల ప్రశాంత్ పటేల్ ఆధ్వర్యంలో జమ్మికుంట ఆదిత్య ఆసుపత్రి సహకారంతో బుధవారం నిర్వహించిన వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా మహిళలు, వృద్ధులు, యువకులు, పిల్లలు శిబిరానికి రాగా బిపి, షుగర్, ఆస్తమా, జ్వరం, దగ్గు, కీళ్ళ నొప్పులు, రక్త పరీక్షలు, ఈసీజీ, జనరల్ చెక్ అప్ చేసి అవసరమైన వారికి ఉచిత మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ఆకుల శ్రీనివాస్ (జనరల్ ఫిజిషియన్), విజేత రెడ్డి (ఛాతి నిపుణులు), సుందరి (గైనకాలజిస్ట్) తో పాటు గ్రామస్తులు మాజీ సర్పంచ్ విజయ లక్ష్మణ్, మాజీ ఉప సర్పంచ్ సమ్మిరెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# దేశ భవిష్యత్తుకు పునాది నేటి యువత

### డాక్టర్ బిఎన్ రావు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



దేశ భవిష్యత్తు కు పునాది నేటి యువత అని డాక్టర్ బిఎన్ రావు హెల్త్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ బి. నరేందర్ రావు పేర్కొన్నారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలోని గ్రంథాలయానికి పోటీ పరీక్షల కోసం 40వేల రూపాయల విలువ గల తెలుగు అకాడమీ పుస్తకాలను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పలువురు విద్యార్థులు పోటీ పరీక్షల కోసం హజరవుతుంటారని, వారికి సరైన మెటీరియల్ లభించకపోవడంతో ఇబ్బంది పడుతున్నారని, వారి ఇబ్బందిని తొలగించడం కోసం తాను ముందుకు వచ్చినట్లు తెలిపారు. తెలుగు అకాడమీ ఇతర పోటీ పరీక్షల కోసం అవసరమయ్యే మెటీరియల్ పరీక్షల కోసం సిద్ధపడే వారికి ఉంటే ఎంతో ఉపయోగకరమైనవని అన్నారు. యువత చేతిలోనే దేశ భవిష్యత్తు ఉందన్న విషయం ఫౌండేషన్ గుర్తించి వారికోసం పుస్తకాలను అందిస్తుందని అన్నారు. యువత కూడా గ్రంథాలయాల్లో ఉన్న పుస్తకాలను సద్వినియోగం చేసుకొని రాబోయే కాలంలో జరిగే పోటీ పరీక్షల్లో విజయం సాధించాలని ఆయన కోరారు. రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు చందుపట్ల జనార్దన్ మాట్లాడుతూ... యువత భవిత కోసం పోటీ పరీక్షల పుస్తకాలను ఉచితంగా అందజేయడం డాక్టర్ బిఎన్ రావు ఫౌండేషన్ గొప్పతనం అని అన్నారు. డిటిఎఫ్ నాయకులు వేల్పుల రత్నం మాట్లాడుతూ... పోటీ పరీక్షలకు పోటీపడే అభ్యర్థులు ఈ పుస్తకాలను ఉపయోగించుకొని లబ్ధిపొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఆంజనేయ రావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు గోస్కుల శ్రీనివాస్, డాక్టర్ రామలింగ రెడ్డి, డాక్టర్ తొగరు విద్యాసాగర్, లైబ్రేరియన్ కనక రత్నం, గంగిశెట్టి జగదీశ్వర్, ఎస్టి మునీరొద్దీన్, ప్రభాకర్, మార్త రవీందర్, మోరె సతీష్, అరుణ్, శ్రావణి, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# పాపయ్యపల్లిలో ఘనంగా పోచమ్మ బోనాలు

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



జమ్మికుంట మండలంలోని పాపయ్యపల్లి గ్రామంలో మహిళలు శ్రావణమాసంలో అత్యంత భక్తిశ్రద్ధలతో పోచమ్మ తల్లికి బోనాలను సమర్పించారు. జమ్మికుంట మండలంలోని పాపయ్యపల్లి గ్రామంలో శ్రావణమాసం సందర్భంగా పోచమ్మ తల్లి బోనాలను గ్రామస్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. పాపయ్యపల్లి గ్రామంలో శ్రావణమాసంలో ఐదు సంవత్సరాలకు ఒక్కసారి పోచమ్మ తల్లి బోనాలను ఘనంగా నిర్వహిస్తుంటారు. శ్రావణ మాసంలో మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో ఒక్కపొద్దులు ఉంటూ పోచమ్మ తల్లి బోనాలను నిర్వహిస్తూ, గ్రామంలోని గొడ్డుగోదా బాగుండి, పాడి పంట మంచిగా పండాలని, గ్రామ సుభిక్షంగా ఉండాలని, పోచమ్మ తల్లి బోనాలను నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# రైతులు ప్రతిపక్షాల ట్రాప్‌లో పడొద్దు

### -రుణమాఫీపై ఆందోళన చెందవద్దు

### -కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



సాంకేతిక కారణాల వల్ల కొంతమందికి రుణమాఫీలో ఆలస్యం జరుగుతున్నదని, అలాంటి వారికి రుణాన్ని మాఫీ చేసే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కావాలనే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేయడానికి ప్రతిపక్షాలు కుట్ర చేస్తున్నాయని, దీన్ని రైతులు గమనించాలని కోరారు. వారి ట్రాప్‌లో రైతులు పడవద్దని, లేనిపోని కన్ఫ్యూజ్ క్రియేట్ చేసి మోసం చేస్తారని సూచించారు. రుణమాఫీ కాని రైతులు ఆందోళన చెందవద్దని సంబంధిత క్లస్టర్ వ్యవసాయశాఖ అధికారుల దగ్గరకు వెళ్లి పత్రాలను ఇస్తే వారు పరిశీలించిన తర్వాత రుణమాఫీ అవుతుందని అన్నారు. ఎలాంటి భయాందోళనలకు గురి కావద్దని, కాంగ్రెస్ పార్టీ నిరంతరం రైతుల పక్షాన ఉంటుందని, వారి సంక్షేమ ధ్యేయంగా ముందుకు సాగుతుందని హామీ ఇచ్చారు.

# అరుదైన గుండె శస్త్ర చికిత్స

### -రెనే హాస్పిటల్‌లో పదిరోజుల వయస్సు కలిగిన శిశువుకు గుండె రంధ్రంకు శ్రస చికిత్స

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

రెనే కార్డియాలజీ విభాగం ఆధ్వర్యంలో కేవలం 900 గ్రాముల బరువు కలిగిన పది రోజుల వయసు కలిగిన శిశువుకు గుండె రంధ్రంకు సంబంధించిన అరుదైన శస్త్ర చికిత్స విజయవంతంగా నిర్వహించారు. ఈ శిశువు కరీంనగర్ ప్లోరెన్స్ పిల్లల ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పుట్టుకతోనే గుండెకు రంధ్రంతో బాధపడుతుంది. రెనే హాస్పిటల్ చిన్న పిల్లల గుండె వైద్య నిపుణులు డాక్టర్ రాజా విజయేంద్ర రెడ్డి చికిత్స ను అందిస్తున్నారు. మందులతో ఎంత ప్రయత్నం చేసినా ఫలితం అందకపోవడంతో తన సలహా మేరకు రెనే హాస్పిటల్ నందు బుధవారం ఉదయం ఆ శిశువుకు గుండె రంధ్రం మూసుకుపోయే విధంగా ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించారు. గతంలో కూడా కేవలం 1200 గ్రాముల బరువు ఉన్న శిశువుకు విజయవంతంగా ఆపరేషన్ నిర్వహించారు. కానీ కరీంనగర్ వైద్య చరిత్రలో కేవలం 900 గ్రాముల బరువు ఉన్న శిశువుకు పిడిఏ క్లోజర్(గుండె రంధ్రానికి శస్త్ర చికిత్స) చేయడం ఇదే తొలిసారి అని అన్నారు. ఇంతకాలం ఇలాంటి శస్త్ర చికిత్సల కోసం హైదరాబాద్‌కు వెళ్ళాల్సి ఉండేది. కానీ ఇప్పుడు కరీంనగర్ రెనే హాస్పిటల్‌లో పూర్తి స్థాయి గుండెకు సంబంధించిన చికిత్సలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఈ శస్త్ర చికిత్సలో గుండె వైద్య నిపుణులు డాక్టర్ రాజా విజయేంద్ర రెడ్డి, డాక్టర్ దినకర్ తాటిమట్ల, డాక్టర్ శ్రావణ్ కుమార్, డాక్టర్ కృష్ణారెడ్డి, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా శస్త్ర చికిత్స నిర్వహించిన రెనే కార్డియాలజీ బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు.



# రైతుల రుణమాఫీపై ఆందోళన చెందవద్దు.. ఒడితల ప్రణవ్

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: సాధారణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఏ మాట ఇచ్చిందో.. ఆ మాటకు కట్టుబడి ఉందని, సంపూర్ణంగా రుణమాఫీ జరుగుతుందని, రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని హుజురాబాద్ నియోజకవర్గ కాం గ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ బుధవారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. కొన్ని సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీలో ఆలస్యం జరుగుతున్న విషయం వాస్తవమేనని, రుణమాఫీ చేసే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదని ఆయన అన్నారు. రుణం మాఫీ కానీ రైతులు హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్ మండలాల పరిధిలోని రైతులు సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని ప్రణవ్ రైతులకు విజ్ఞప్తి చేసారు. 2లక్షల వరకు రుణాలు తీసుకున్న రైతులకు ఇప్పటికే విడుతల వారిగా వారి ఖాతాలలో డబ్బులు జమచేసామని, మరల రైతులు తిరిగి రుణాలు తీసుకునేందుకు అవకాశం కల్పించేలా కాంగ్రెస్ ప్రభుత్వం బ్యాంకర్లకు ఆదేశాలు జారీ చేసారని ప్రణవ్ వెల్లడించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్దిని జీర్ణించుకోలేని



బిఆర్ఎస్, బిజెపి రాజకీయ పార్టీలు బదనం చేయడానికి కుట్రలు చేస్తున్నారని, ఈ విషయాన్ని రైతులు గమనించాలని ప్రణవ్ రైతులకు విజ్ఞప్తి చేసారు. గత 10ఏండ్ల కాలంలో రైతుల రుణమాఫీ పేరిట ఆగమయ్యారని, ఇప్పుడిప్పుడే కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీతో న్యాయం చేస్తుంటే దాన్ని చూసి ఓర్వలేక ప్రతిపక్ష రాజకీయ పార్టీలు కల్లబొల్లి మాటలు చెప్పి రైతులను పక్కదారి పట్టిస్తూ రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని కాంగ్రెస్ నేత ప్రణవ్ మండిపడ్డారు. గతంలో లక్ష రుపాయల రుణమాఫీకి అప్పటి ప్రభుత్వం ఐదేండ్ల సమయం తీసుకుందని ప్రణవ్‌బాబు ఎద్దేవ చేసారు. అధికారంలోకి వచ్చిన ఏడు మాసాలలోపే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట తప్పకుండా చిత్తశుద్దితో పనిచేస్తూ, రైతుల ఖాతాలలో డబ్బులను జమచేసిందని ప్రణవ్ అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, రుణమాఫీ కానీ రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావద్దని ప్రణవ్ రైతులకు విజ్ఞప్తి చేసారు.




# ఉచిత వైద్య శిబిరం

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:




జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వెంకటేశ్వరపల్లి గ్రామంలో డాక్టర్ హిమబింధు ఆధ్వర్యంలో జమ్మికుంట 5వ వార్డులో డాక్టర్ చందన ఆధ్వర్యంలో బుధవారం ప్రభుత్వ వైద్య శిబిరం నిర్వహించారు. వెంకటేశ్వరపల్లి గ్రామంలో 45 మంది గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ముగ్గురు జ్వరం ఉన్న వారి నుండి రక్తపూతల నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం ల్యాబ్ కి పంపించారు. అదే విధంగా జమ్మికుంట 5వ వార్డులో ఇద్దరు జ్వర పీడితులను గుర్తించి రక్త పూతల నమూనాలను సేకరించి వ్యాధి నిర్ధారణ పరీక్షల కొరకు ల్యాబ్ కి పంపించారు. అదే విధంగా గ్రామస్తులకి సీజనల్ వ్యాధుల గురించి రక్తహీనత గురించి పోషకాహారం గురించి, వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత గురించి డాక్టర్ హిమబింధు, డాక్టర్ చందన, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, సూపర్‌వైజర్స్ సదానందం, రత్నకుమారి, 5వ వార్డు కౌన్సిలర్ పిట్టల శ్వేత రమేష్, ఏఎన్ఎం రజిత, ఆశా కార్యకర్తలు సువర్ణ, సుజాత, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల రుణమాఫీ ధర్నాకు నేడు కదలిరండి.. ఎమ్మెల్యే కౌశిక్ పిలుపు

## హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా..

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: ఎన్నికల సమయంలో అధికారమే లక్ష్యంగా కల్లబొల్లి కబుర్లు రాష్ట్ర ప్రజానీకానికి, రైతన్నలకు, సబ్బండ వర్గాలకు ఆచారణకు అమోదయోగ్యంకానీ, హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తొమ్మిది నెలల పాలనలోనే బొక్కబోర్లపడిందని, రుణమాఫీకానీ హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్ మండలాల రైతులు గురువారం ఉదయం 9గంటలకు స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద జరపతలపెట్టిన మహాధర్నాకు రైతులు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో కదలిరావాలని హుజురాబాద్ బిఆర్ఎస్ పార్టీ శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం సాయంత్రం ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ప్రభాతవార్తతో మాట్లాడుతూ రాష్ట్రంలో కేవలం 40శాతం మంది రైతులకు కూడా రుణమాఫీ జరగలేదని, హుజురాబాద్ నియోజకవర్గంలో అర్హులైన రైతులందరికి ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ.. ధర్నా నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి తెలిపారు. నియోజకవర్గంలో రైతులతో పాటు సబ్బండ వర్గాల ప్రజల శ్రేయస్సు కోసం అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ, అన్న పిలిస్తే.. నేనునంటూ నియోజకవర్గంలో ప్రజల నీడలో కొనసాగుతున్నానని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గ అభి వృద్ది కి నిధులు కేటా యించాలని, కాంగ్రెస్ ప్రభుత్వ అధిష్టానానికి ఇప్పటికే విన్న వించడం జరిగిందన్నారు. జమ్మి కుంటలాంటి పట్టణంలో నివాసాల మధ్య వరద కాల్వ నిర్మాణం కోసం తక్షణ నిధులు కావాలని విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ పరంగా అర్హులైన నిరుపేదలకు మెడికల్ రియం బర్స్ మెంట్, కళ్యాణలక్ష్మి, షాదిముబారక్, సిఎంఆర్ఎఫ్ చెక్కులు సకాలంలో అందడానికి ఎప్పటికప్పుడు కృషి చేస్తున్నట్లు తెలిపారు. రైతుల రుణమాఫీపై కాం గ్రెస్ ప్రభుత్వం స్పష్టతలేని ప్రకటనలు చేస్తుందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు వెయ్యి రూపాయలు మొదలుకుని, రెండు లక్షల వరకు బేషరతుగా రాష్ట్ర వ్యాప్తంగా రైతుల రుణమాఫీ చేసి తీరాలని లేని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజాబలాన్ని ప్రభుత్వానికి రుచి చూపిస్తామని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి హెచ్చరించారు. ఆరు సంక్షేమ పథకాలు ఇప్పటికి సక్రమంగా అమలు కావడంలేదని నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి మరుగునపడిపోయిందన్నారు. జాబ్ క్యాలెండర్ అంటూ.. మాటలకే పరిమితమతమవుతున్న, ఇంత వరకు ఉద్యోగ నియమకాలు చేపట్టలేదని, ఆనాడు కేసిఆర్ పెట్టి పూర్తి చేసిన ఉద్యోగాలు పత్రాలు అందజేసి, మేమిచ్చామని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని రైతాంగం, రుణమాఫీ కానీ వారు హుజురాబాద్‌కు తరలిరావాలని, పోరాడి సాధించుకోవాలని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి పిలుపునిచ్చారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రానికి స్థలం కేటాయించాలని ఎమ్మెల్యేకు వినతి

మల్యాల, ప్రభాత వార్త:



ముత్యంపేట పరిధిలోని ఎస్ఆర్ఎస్‌పి వరద కాలువ కిలోమీటర్ 79గల స్థలాన్ని గత పది సంవత్సరాలుగా మల్యాల లోని కొత్తపేట, గుడిపేట, ముత్యంపేటకు చెందిన రైతులు సొంత ఖర్చులతో ధాన్యం కొనుగోలు కేంద్రానికి చదును చేసుకొని నిర్వహించుకుంటున్నామని, ఆ స్థలాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రానికి మాత్రమే కేటాయించాలని బుధవారం ఆయా గ్రామాల రైతులు చొప్పదండి ఎమ్మెల్యే సత్యం ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించి ఆ స్థలం కేటాయించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంత ప్రకాష్ రెడ్డి, బద్దం రామచంద్ర రెడ్డి, బద్దం తిరుపతి రెడ్డి, సంత మోహన్ రెడ్డి, సింగిరెడ్డి లచ్చిరెడ్డి, సంత ప్రతాప రెడ్డి, మల్లారెడ్డి, మల్లయ్య, అంజయ్య, రవీందర్, మహేష్, అంజయ్య, మొత్కుల నర్సయ్య పాల్గొన్నారు.

# పూర్తిస్థాయి గైనకాలజిస్ట్ డాక్టర్ ను ఏర్పాటు చేయాలని బిజెపి శ్రేణుల వినతి

వేములవాడ టౌన్, ప్రభాత వార్త: వేములవాడ ఏరియా ఆసుపత్రిలో గత కొంతకాలంగా గైనకాలజీ డాక్టర్ లేకపోవడం వల్ల పేద, మధ్య తరగతి గర్భిణీ స్త్రీల ప్రసవాలు చేయకపోవడం వల్ల చాలా ఇబ్బందులకు గురవుతున్న విషయం పట్ల బుధవారం వేములవాడ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో స్థానిక దవాఖానా సూపరిండెంట్ పెంచలయ్య కి పూర్తి స్థాయి గైనకాలజిస్ట్ డాక్టర్ ను నియమించి ఇరవై నాలుగు గంటలు వైద్య సేవలు అందించాలని వినతి పత్రం అందించారు. గతంలో కాయకల్ప లాంటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో అవార్డులందుకున్న దవాఖాన నేడు నిద్రావస్థలో ఉందని, గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మాణం చేసిన వేములవాడ వందపడకల ఆసుపత్రిలో కేంద్ర ప్రభుత్వ ప్రోత్సాహంతో కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ సురక్ష పేరుతో గతంలో దాదాపుగా 60 లక్షల రూపాయల ఆక్వేప్మెంట్స్ అందించడం జరిగింది. కానీ గత నాలుగు నెలలకు పైగా గైనకాలజీ డాక్టర్ పూర్తిస్థాయిలో అందుబాటులో లేకపోవడం వల్ల ఆసుపత్రిని నమ్ముకున్న గర్భిణీ స్త్రీలు అయోమయానికి గురై ఆందోళన చెందుతున్నారు. గనుక ఈ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వేములవాడ వంద పడకల ఏరియా



ఆసుపత్రిలో పూర్తిస్థాయి గైనకాలజిస్ట్ డాక్టర్ ని వైద్య సిబ్బందిని నియమించి ఇరవై నాలుగు గంటల స్కానింగ్, ఎక్స్‌రే తో కూడిన మెరుగైన వైద్య సేవలు అందించాలని బిజెపి పక్షాన ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బిజెపి పట్టణ అధ్యక్షులు రేగుల సంతోష్ బాబు, పిసినెటి హనుమండ్లు, వివేక్ రెడ్డి, నేరెళ్ళ సాయి, మైలారం శ్రీనివాస్, నాగుల మొక్షిత్, మేరుగు లక్ష్మణ్, నామాల శేఖర్, బిళ్ళ కృష్ణ, సగ్గు రాహుల్, రేగుల శ్రీకాంత్, కొరెపు వెంకటేష్, నేరెళ్ళ కిరణ్, పందుగ హరీష్, ఖమ్మం పృథ్వీరాజ్, అన్నం నర్సయ్య, బిజెపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## ఎస్‌సి వర్గీకరణకు నిరసనగా బంద్ కు పిలుపు

వీణవంక, ప్రభాత వార్త: ఈనెల 1న ఎస్‌సి వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పును ఇస్తూ రాష్ట్రాలకు అధికారాలను కల్పించడాన్ని నిరసిస్తూ బుధవారం రాష్ట్ర మాల సంఘం ఇచ్చిన భారత్ బంద్ పిలుపు మేరకు వీణవంక మండల కేంద్రంలో మండలంలోని వివిధ గ్రామాల మాల కులస్తులు పాల్గొని బంద్ పాటించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కర్నె నర్సయ్య, ప్రధాన కార్యదర్శి ఎడ్ల శ్రీనివాస్, జిల్లా నాయకుడు రత్నం, వీణవంక అధ్యక్షులు వోరెం రవీందర్, ఉపాధ్యక్షులు శ్రీజన్, ప్రధాన కార్యదర్శి సాగర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రజా పాలనలో అభివృద్ధి, సంక్షేమమమే లక్ష్యంగా ముందుకు

**- రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**

**- గోదావరిఖనిలో 29.50 కోట్ల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

కాంగ్రెస్ ప్రజా పాలనలో అభివృద్ధి, సంక్షేమమమే లక్ష్యంగా ముందుకు సాగడం జరుగుతుందని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. టియుఎఫ్ఐడిసి నిధుల నుంచి



గోదావరిఖని కల్యాణ్ నగర్, లక్ష్మినగర్, మేదర్ బస్తీ, ఆనియన్ స్ట్రీట్‌లలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్లు, సెంట్రల్ లైటింగ్ అభివృద్ధి కోసం 29.50కోట్ల నిధులతో కల్యాణ్ నగర్‌లో రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, రామగుండం మేయర్



డాక్టర్ బంగి అనిల్ కుమార్, అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ, నగర కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులను కేటాయిస్తూ అన్ని ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి పరుస్తుందని, అంతేగాకుండా ఆరు గ్యారెంటీలతో ఇప్పటికే అర్హులందరికీ సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలకు శ్రీకారం చుడుతామని అన్నారు. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ ఒక సంవత్సర కాలంలో రామగుండం నియోజక వర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని, ప్రజలు తమ సహకారాన్ని అందించాలని, మంత్రి శ్రీధర్‌బాబు సహకారంతో 800 మెగవాట్ల విద్యుత్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేసి, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బొంతల రాజేష్‌తోపాటు కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలున్నారు.

# జాతీయ రహదారుల భూసేకరణ త్వరితగతిన పూర్తి

**- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి



శాంతి కుమారి తెలిపారు. బుధవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి వికాస్



రాజ్‌తో కలిసి జాతీయ రహదారుల భూసేకరణపై మంచిర్యాల, వరంగల్, హన్మకొండ, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్, ఖమ్మం జిల్లాల కలెక్టర్‌లతో వీడియో సమావేశాన్ని నిర్వహించి, సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతోపాటు ఈ సమావేశంలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి హనుమా నాయక్, తహశీల్దార్, సంబంధిత అధికారులు, తదితరులున్నారు.

# ఆర్ఓఆర్ చట్టం ముసాయిదా బిల్లుపై చర్చ

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ఆగస్టు 22న సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నూతన ఆర్ఓఆర్ చట్టం ముసాయిదా బిల్లుపై చర్చ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని మేధావులు, నిపుణులు, ఆగస్టు 22న సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నూతన ఆర్ఓఆర్ చట్టం ముసాయిదా బిల్లుపై నిర్వహించే చర్చ కార్యక్రమంలో పాల్గొని తమ విలువైన సూచనలు, సహాలు ఇవ్వాలని కోరారు.



# నేరాలు తగ్గేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలి

**- ప్రతి కేసులో ప్లాన్ ఆఫ్ యాక్షన్‌తో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలి**

**- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

నేరాలు తగ్గేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి సబ్ డివిజన్ పోలీసు అధికారులతో కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్‌లో నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ మాట్లాడుతూ నేరాల ఛేధనలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని, నేరస్తులకు శిక్ష పడే విధంగాచర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి కేసులో ప్లాన్ ఆఫ్ యాక్షన్‌తో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా పెండింగ్ ఉన్న కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల పురోగతిపై అడిగి తెలుసుకున్నారు. విచారణ వెంటనే పూర్తి చేసి కోర్టుల ఛార్జి షీటు దాఖలు చేయాలని అన్నారు. నిందితులకు శిక్ష పడే విధంగా విచారణలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. సమావేశంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ రాజు, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్ర రావు, పెద్దపల్లి ఎసిపి జి.కృష్ణ, సిసిఎస్ ఎసిపి వెంకటస్వామి, సిసిఆర్‌బి ఇన్‌స్పెక్టర్ స్వామి, ఐటి కోర్ ఇన్‌స్పెక్టర్ ప్రమోద్ రావు, పెద్దపల్లి సబ్ డివిజన సిఐలు, ఎస్ఐలున్నారు.



# పెద్దపల్లి వార్త



పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

# సైబర్ నేరాలోల వినియోగించేందుకు పాత ముబైల్ ఫోన్లను అక్రమంగా కొనుగోలు

**- ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసిన సైబర్ సెక్యూరిటీ బ్యూరో**

**- 4వేల ముబైల్ ఫోన్లు, మూడు బైకుల స్వాధీనం**

పెద్దపల్లి, ప్రభాతవార్త.





సైబర్ నేరాల్లో వినియోగించుకునేందుకు పని చేయని పాత ముబైల్ ఫోన్లు అక్రమంగా కొనుగోలు చేస్తున్న ముగ్గురు వ్యక్తులను సైబర్ సెక్యూరిటీ బ్యూరో రామగుండం పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు రామగుండం పోలీస్ కమిషనర్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఇన్‌స్పెక్టర్ కృష్ణమూర్తి వివరాలను ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్టీపీసీ మేడిపల్లి ఏరియాలో బిహార్‌కు చెందిన కొందరు వ్యక్తులు అనుమానాస్పదంగా సంచరిస్తున్న సైబర్ నేరాల కోసం పాత ముబైల్ ఫోన్లను తక్కువ ధరకు ప్రజల నుంచి కొనుగోలు చేసి ప్లాస్టిక్ వస్తువులు లేదా డబ్బును ఇచ్చి కొనుగోలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని రామగుండం సిసిపిఎస్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో సిబ్బందికి సమాచారం అందగా, సిసిసిపిఎస్ ఎస్‌హెచ్ఓ కృష్ణమూర్తి, సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని అనుమానాస్పదంగా ఉన్న బీహార్‌కు చెందిన మహ్మద్ షమీమ్, అబ్దుల్ సలాం, మహ్మద్ ఇఫ్తికార్‌లను అరెస్ట్ చేసి, వీరి వద్ద నుంచి సుమారు 4వేల పాత ముబైల్ ఫోన్లు మూడు గోనె సంచులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరిపై టిజిసిఎస్‌బిలోని సిసిపిఎస్‌లో పలు సెక్షన్ కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రజలు తమ పాత ముబైల్ ఫోన్లను గుర్తు తెలియని వ్యక్తులకు అమ్మవద్దని, ఇవ్వవద్దని సూచించారు.

# మౌమిత దేబ్నాథ్, తస్లీమ్ జహాకు కొవ్వత్తులతో నివాళి

పెద్దపల్లి, ప్రభాతవార్త.

అత్యాచారం, హత్యకు గురైన కోల్‌కత్తా అర్జికర్ ఆసుపత్రి డాక్టర్ మౌమిత దేబ్నాథ్, ఉత్తరాఖాండ్‌లో హత్యా చారంకు గురైన తస్లీమ్ జహా అనే నర్స్‌కు పెద్దపల్లి ముస్లిం యూత్ ఆధ్వర్యంలో స్థానిక జెండా చౌరస్తా వద్ద కొవ్వత్తులతో నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ముస్లిం యూత్ సభ్యుడు ఇమ్రాన్, ఫారన్ మస్జిద్ ఇమామ్ సయ్యద్ ఇమ్రాన్ సూఫీ, కాంగ్రెస్ మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ మస్రత్ మాట్లాడుతూ మహిళలకు సమాజంలో భద్రత కొరవడిందని, మహిళలు భద్రతగా ఉండాలంటే ప్రతీ ఒక్కరూ తమ బాధ్యతగా భావించాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా, మహిళలకు భద్రత కల్పించడం కోసం మనందరం కలిసి పని చేయాలని, ఆయా సంఘటనలో నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మిస్బా, సల్మాన్, దారుల్ ఖైర్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు, కార్యదర్శి జమీరుద్దీన్ వాజిద్, సయీద్ అహ్మద్, జమాతే ఇస్లామ్ హింద్ అధ్యక్షుడు జావిద్, హకీం, షఫీ తదితరులున్నారు.



# బాలలకి స్నేహపూర్వక వాతావరణాన్ని కల్పించాలి

**బాలల సమస్యలపై అందరికీ అవగాహన కలిగి ఉండాలి**

**ఎంపీడీవో జవహర్ రెడ్డి**



**గోవిందరావుపేట, ఆగష్టు 21, ప్రభాతవార్త :** జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాలల హక్కుల పరిరక్షణ కోసం, గోవిందరావుపేట మండలంలో బాలల పరిరక్షణ కమిటీని స్థానిక ఎంపిడివో కార్యాలయం నందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపిడివో జవహర్ రెడ్డి ఉపన్యాసం చేస్తూ, బాలలకి స్నేహపూర్వక వాతావరణాన్ని ఏర్పర్చడం మనందరి బాధ్యత అని, బాలల అందరికి బంగారు భవిష్యత్తును అందించడం, స్నేహపూర్వకమైన స్వేచ్ఛాయుతమైన వాతావరణాన్ని కల్పించడం అందరి ప్రాథమిక బాధ్యత అని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. బాలల హక్కులను పరిరక్షించడం, బాలలందరూ సరైన విద్యా అవకాశాలను పొందడం మొదలైన వాటిని పర్యవేక్షిస్తూ, గ్రామ స్థాయిలో బాలల హక్కుల కమిటీలను పర్యవేక్షించేందుకు మండల బాలల పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈసందర్భంగా బాలల పరిరక్షణ కమిటీ సభ్యులు స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమిరెడ్డి మాట్లాడుతూ పిల్లల సమస్యలపైన అందరికీ అవగాహన కలిగి ఉండాలని పిల్లల హక్కుల పరిరక్షణ కోసం మండల స్థాయిలో కమిటీ ఏర్పాటు చేయడం చాలా సంతోషించ దగినది అని అన్నారు. అనంతరం సీడీపీవో జి.మల్లీశ్వరి కమిటీ అమూల్యమైన వారసత్వ సంపద అని, వారి హక్కులు ఉల్లంఘనకు గురికాకుండా చూడాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులు మరియు అధికారులందరిపైనా ఉందని అన్నారు. మండల స్థాయి బాలల పరిరక్షణ కమిటి ఆధ్వర్యంలో సభ్యులం అందరమూ మండలంలో బాల్య వివాహాలు, బాల కార్మికులు వంటి బాలల హక్కుల ఉల్లంఘనలు జరుగకుండా చూస్తామని, గ్రామ స్థాయి బాలల పరిరక్షణ కమిటీలతో సమన్వయం చేసుకుంటామని అన్నారు. మండల వైద్యాధికారి చంద్రకాంత్ మాట్లాడుతూ, మండల బాలల పరిరక్షణ కమిటీ యొక్క విధులు నిర్వర్తించాల్సిన బాధ్యతలు, ఉత్తమ బాలల పరిరక్షణ కమిటీ పాటించాల్సిన సూచికలను గురించి వివరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కిశోర బాలిక, బాలుడు, వారి యొక్క ఆలోచన విధానాలను, కమిటీ మెంబర్స్‌కి తెలియజేయడం జరిగింది. అదేవిధంగా వారియొక్క సూచనలను కూడా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల బాలల పరిరక్షణ కమిటటీ పదిహేను మంది సభ్యులు ఎంపిడీవో, సిడిపిఓ, మెడికల్ ఆఫీసర్, హెచ్ఎం, యూత్ లీడర్, ఆర్‌ర్జుటీ, ఎన్జీవో, అధ్యక్షులు, డిసిపియు సోషల్ వర్కర్ జ్యోతి, నలుగురు కిశోర బాలలు, స్థానిక సూపర్వైజర్ తదితరులు పాల్గొన్నారు.

# లవ్వాల గ్రామానికి రోడ్డు వద్దా....?

**పట్టింపు లేకుండా పోయిన ఐటిడిఏ అధికారులు**

**అక్కడి గిరిజనులకు ఎన్నో ఏళ్లగా రోడ్డు కష్టాలు**

**గత ఎస్ఐ కిషోర్ కుమార్ సేవలతో గ్రామస్తులకు బ్రతుకు దెరువు**

**ఇప్పటి వరకు ఆ గ్రామాన్ని ఏ అధికారి సందర్శించలేదు**

**ప్రధాన రోడ్డు నుండి 5 కి. మీటర్లు కాలినడకన వెళ్లాలి**

**తాడ్వాయి, ఆగష్టు 12, ప్రభాతవార్త:** అదొక కుగ్రామం. రోడ్డు పక్కనే గానీ అడవిలో ఉంటుంది. పస్ర నుండి తాడ్వాయి వెళ్లేదారిలో జలగలంచకు ముందుగా ఉంటుంది. ఈ గ్రామం పేరు లవ్వాల. దీనిని ఐటిడిఏ పీవోగానీ, జిల్లా కలెక్టర్‌గానీ సందర్శించలేదు. వర్షాలకు సాగు చేసిన పంటలే తప్ప గుంతలు, చెరువులు లేక పోవడం ఐ టిడిఏ నిర్లక్ష్యమే అవుతుంది. దేశంలోనే ఏ ఊరు వెళ్లినా గుంతనో, చెరువుతో తవ్వించడం ఉంటుంది. కానీ ఇక్కడ అలాంటివి ఏమీ లేక పోవడం పట్టించుకోవడం అనేది లేదనేది తెలుస్తోంది. 20 ఏళ్ల కిందట తాడ్వాయి ఎస్ఐగా పని చేసిన కిషోర్ కుమార్ పోలీస్ అధికారి దృష్టికి లవ్వాల గిరిజనులు తీసుకెళ్లారు. సమస్యలను పరిష్కరించేందుకు మీడియా మిత్రులతో కలిసి లవ్వాల గ్రామాన్ని సందర్శించారు. విషయం తెలుసుకొని గ్రామానికి పై భాగాన నీళ్ల ఒర్రె పారుతుంది. పై అధికారుల అనుమతితో ఈ ఒర్రెపై చెక్ డ్యామ్ నిర్మించారు.



దీంతో పంట పొలాలకు సాగు నీరు అందుతుంది. ట్రాన్స్‌ఫార్మర్‌ను సైతంఏర్పాటు చేయించారు. ఇంతలో ఆపోలీస్ అధికారి బధిలీ అయ్యారు. రోడ్డు సమస్య తీరకుండానే మిగిలిపోయిందని గ్రామస్తులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుపై రాళ్ల కొట్టుకు పోయిన గుంతలు ఏర్పడ్డాయి. వర్షం కురిస్తే ఆ గుంతల్లో నీరు నిలుస్తున్నాయి. వరద మయంగా మారుతుంది. గ్రామస్తులు కాలినడకన వెళ్తున్నారు. దీంతో నరక యాతన పడుతున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ గానీ, ఐటిడిఏ పీవో కానీ ఏనాడు లవ్వాల గ్రామాన్ని సందర్శించి పట్టించుకోలేదు. ఇప్పటికైనా ములుగు జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర్ లవ్వాల గ్రామాన్ని సందర్శించి సమస్యలు పరిష్కరించాలని గ్రామస్తులు, రైతులు, మహిళలు, యవకులు కోరుతున్నారు.

# కోతుల నివారణకు రాధా స్టీల్స్ సహాయం

***మంగపేట ఆగస్టు21, ప్రభాతవార్త***

మంగపేట మండలంలోని కమలాపురం గ్రామంలో కోతులు ఎక్కువగా ఉనాన్యని గ్రామస్తులపై నిత్యం దాడులు చేసి కరుస్తున్నాయని దీనితో రోడ్ల మీద, గల్లీల్లో తిరగాలంటేనే గ్రామస్తులు భయాంధోళనలకు గురవుతున్నారు. దీనితో గ్రామంలో కోతుల నివారణకు కమిటీని వేసి కోతులను పడుతున్నారు. ఈక్రమంలో గ్రామంలో చందాలు వసూళ్ళు చేస్తున్నారు. అందులో బాగంగానే బిల్ట్ స్క్రాప్ కాంట్రాక్ట్ రాధా స్టీల్స్ మేనేజర్ అశ్విన్‌కుమార్‌ను స ంప్రదించగా సంస్థ నుండి రూపాయలు 20వేలు కమిటీకి అందించారు. హైద్రాబాద్‌కు చెందిన ఆధా స్టీల్స్ సంస్థ వారు మంగపేట మండలంలోని కమలాపురంలోని పేదలకు, ఆలయాలు సీతారామ చంద్రస్వామి ఆలయం, శ్రీశిర్డి సాయిబాబా ఆలయంలో నిత్య అన్నధాన కార్యక్రమాలకు బారీ ఆర్ధిక సహాయంతో పాటు ఆలయం ఆవరణలో కోతులు, కుక్కలు, దోంగలు రాకుండా నివారణకు గోడలకు ఎలక్ట్రికల్ వైర్ ఏర్పాటుకు నిధులు ఇచ్చినట్లు ఆలయ కమిటీ వారు తెలిపారు. బిల్ట్ ఫాక్టరీలో స్క్రాప్ కాంట్రాక్ట్ తీసుకున్న రాధాస్టీల్స్ సంస్థ గ్రామంలో అనేక కార్యక్రమాలకు ఆర్ధిక సహాయం చేయడానికి ము ందుకు వచ్చినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో కమలాపురం గ్రామ పెద్దలు చింతా పున్నారావు, మునిగాల రాకేష్, బట్టరుశెట్టి గౌతం, సిద్దాబత్తుల జగదీష్, సాంబిరెడ్డి, సిద్దంశెట్టి లక్ష్మణ్‌రావు, తుక్కాని శ్రీను తదితరులు



# మంగపేట పోలీస్ ఆధ్వర్యంలో క్రీడలు

**యువత డ్రగ్స్‌కి దూరంగా ఉండాలి**

**బహుమతులు అందించిన సిఐ, ఎస్ఐ**

**మంగపేట ఆగస్టు21, ప్రభాతవార్త** మంగపేట పోలీస్ ఆధ్వర్యంలో బుధవారం మండల స్థాయి వాలీబాల్ పోటీలను నిర్వహించారు. ఈపోటీల్లో ప్రతిభ కనబర్చి గెలుపొందిన ప్రధమ బహుమతిని చింతగుంట గ్రామ క్రీడాకారులు, ద్వితీయ బహుమతి రాజుపేట క్రీడాకారులు గెలుపొందారు. ఈక్రీడలకు ముఖ్య అతిధిగా ఏటూర్ నాగారం సీఐ శ్రీనివాస్ హాజరై బహుమతులు అ ందించారు. అనంతరం సిఐ సేకోట్ డ్రగ్ స వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించి యువత డ్రగ్స్ బారిన పడ వద్దని డ్రగ్స గురించి సమాచారాన్ని అందించాలని అందించిన వారికి నగదు పారితోషకం ఇస్తామన్నారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.



# ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు ప్రారంభం

***ఏటూర్‌నాగారం, ఆగష్టు 21, ప్రభాతవార్త:***

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో పదవతరగతి, ఇంటర్మీడియట్ అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని సెప్టెంబర్ 8వ తేదీ అడ్మిషన్లకు ఆఖరు గడువని ఏటూర్‌నాగారం జెడ్పిహెచ్ఎస్ కో ఆర్డినేటర్ వాసం సాంబశివరావు, అసిస్టెంట్ కో ఆర్డినేటర్ పోదెం సమ్మయ్యలు బుధవారం ఒక ప్రకటనలో తెలియజేయడం జరిగింది. ప్రవేశం పొందగోరు విద్యార్ధినీ, విద్యార్థులు ఈ అవకాశాన్ని సధ్వినియోగం చేసుకోవాలని వారు పేర్కొన్నారు. వివరాలకు సెల్: 9491823397 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

# సోషల్ సర్వీస్ వెల్ఫేర్ సొసైటీ సీసీ కెమెరాలు బహుకరణ

***ఏటూర్‌నాగారం, ఆగష్టు 21, ప్రభాతవార్త:***

ఏటూర్‌నాగారం గ్రామ పంచాయతీ పరిధిలో ప్రజలు దొంగల భారీ



నుండి భద్రత, సురక్షితంగా ఉండాలనే సంకల్పంతో సోషల్ సర్వీస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం రూ. 55 వేలు విలువగల సీసీ కెమెరాలను ఆ సంస్థ అధ్యక్షులు వంగరి సుధాకర్, ప్రధాన కార్యదర్శి ఎర్రబెల్లి మనోజ్‌లు స్థానిక ఎస్ఐ తాజుద్దీన్‌కు అందజేయడం జరిగింది. ఈ సందదర్భంగా వారు మాట్లాడుతూ సంఘ విద్రోహశక్తులు, దొంగలను అరికట్టేందుకు ఈ సీసీ కెమెరాలు ఉపయోగపడతాయని అన్నారు. సీసీ కెమెరాలు 100 మంది పోలీసులతో సమానమని, దొంగతాలు నిర్మూలించడంలో ఈ సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ప్రతి ఒక్కరు ఇళ్ల వద్ద, వ్యాపార సముదాయాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఏటూర్‌నాగారం, సోషల్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నేడే దివ్యాంగులు ఉపకరణాల కోసం దరఖాస్తు చేసుకోవాలి

**పసర నాగారం గ్రామ పంచాయతి**

**గోవిందరావుపేట, ఆగష్టు 21, ప్రభాతవార్త :** మహిళా శిశు దివ్యాంగుల మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ ములుగు జిల్లా ఆధ్వర్యంలో దివ్యాంగుల సహాయ ఉపకరణాల కొరకు ఈ నెల 22 గురువారం తేదీన ఆలింకో వారిచే దివ్యాంగుల ఉపకరణాల అబ్దిదారుల ఎంపిక నమోదు శిబిరం పసరనాగారం గ్రామ పంచాయితీ కార్యాలయంలో గురువారం, ఉదయం 10.00 గం॥ల నుంచి ఐదు గంట వరకు ఉంటుందని మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి గార్లపాటి జోహార్ రెడ్డి అన్నారు. ఈ ఎంపిక మరియు నమోదు శిబిరానికి హాజరులైన దివ్యాంగులు ధ్రువ పత్రాలతో శిబిరానికి 1. మూడు పాస్ ఫోటోలు, 2. సదరన్ సర్టిఫికెట్, 3. ఆధార్ కార్డు కాపీలు, 4. ఆదాయ ధ్రువీకరణ పత్రం, 5. యుడిఐడి కార్డు సదరం సర్టిఫికెట్స్, జిరాక్స్ నకలు కాలపీలతో హాజరు కాగలరని, ఈ అవకాశాన్ని గోవిందరావుపేట మండల దివ్యాంగులు వినియోగించు కోవలసినదిగా గోవిందరావుపేట మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి గార్లపాటటి జవహార్ రెడ్డి, డిసబిలిటీ మానిటరింగ్ కమిటీ ప్రెసిడెంట్ ములుగు జిల్లా పెద్దబోయిన శ్రీనివాస్ తెలియజేశారు.



# యెల్ల పోశెట్టి ఎంపిక పట్ల హర్షం వ్యక్తం

చందుర్తి, ప్రభాతవార్త.

తెలంగాణ ఉద్యమకారుల కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్‌గా యెల్ల పోశెట్టి నియామకం పట్ల చందుర్తి మండల కళాకారులు బుధవారం హర్షం వ్యక్తం చేశారు. జిల్లా సాంస్కృతిక కళాకారుల సంఘం ముఖ్య అతిథులు



బుర్రి శంకరయ్య, అద్దగట్ల వెంకటేశ్వర్లు, లింగాల రాజిరెడ్డి, బుర్రి దేవయ్య తదితరుల ఆధ్వర్యంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా సాంస్కృతిక సమైక్య కోశాధికారి బుర్రి శంకరయ్య మాట్లాడుతూ కళా సమస్త వ్యవస్థాపన అధ్యక్షులు, కళాకారుల ఆశా జ్యోతి, సేవ రత్న అవార్డు గ్రహీత, కళాతపస్వి, వేములవాడ ముద్దు బిడ్డ యెల్ల పోశెట్టి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్‌గా ఎంపిక కావడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సీమ శ్రీనివాస రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల సురేందర్ రెడ్డి, వెంగళ భాస్కర్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగాల రాజిరెడ్డి, రాములు, దేవయ్య, కొమురయ్య, మర్రి గౌరయ్య తదితరులున్నారు.

# మూడపల్లిలో గ్రామీణ పోషక ఆరోగ్య దినోత్సవం

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలంలోని మూడపల్లి గ్రామంలో బుధవారం అంగన్‌వాడీ (ఐసిడిఎస్) ఆధ్వర్యంలో గ్రామీణ పోషక ఆరోగ్య దినోత్సవ కార్యక్రమాన్ని



నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్ వైజర్ శంకరమ్మ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బాలింతలు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. పోషకాహార విలువలపై అవగాహన కల్పించారు. తల్లి పాల ప్రాముఖ్యతపై గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యక్తిగత పరిశుభ్రత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం పుష్పలత, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు రాధిక, పద్మ, ఆశ కార్యకర్తలు అరుణ, స్రవంతి, గర్భిణీ స్త్రీలు, బాలింతలు పాల్గొన్నారు.

# రాజన్నను దర్శించుకున్న బలగం మూవీ డైరెక్టర్ వేణు

వేములవాడ, ప్రభాతవార్త.

దక్షిణ కాశీగా పేరు గాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని బుధవారం బలగం సినిమా డైరెక్టర్ వేణు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయంలో స్వామివారికి కోడె మొక్కులు చెల్లించుకొని, గర్భాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. దర్శనం అనంతరం నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం అందించి, స్వామివారిని తీర్థ ప్రసాదాలను అందించారు.



# జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

వేములవాడ, ప్రభాతవార్త.

నిరుద్యోగ ఉద్యోగ ఉపాధి అవకాశాలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. జాబ్ మేళా




పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 25వ తేదీ నుంచి వేములవాడ పట్టణంలోని మహాలింగేశ్వర గార్డెన్‌లో నిర్వహించే జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎస్ఎస్‌సి, ఇంటర్, డిగ్రీ పర్తి చేసిన అభ్యర్థులకు 12వేల నుంచి 40వేల వరకు నెలసరి వేతనం ఉంటుందని తెలిపారు.

# పార్టీ కార్యాలయాలు సమస్యల పరిష్కారానికి వేదికలు

## - 27వ వార్డులో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, ప్రభాతవార్త.

పార్టీ కార్యాలయాలు ప్రజల సమస్యలకు వేదికలుగా నిలుస్తాయని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ పట్టణంలోని భగవంతు రావు నగర్‌లో 27వ వార్డు పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ కార్యాలయాలు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తాయని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ముందుకు పోతున్నామని అన్నారు. రైతు రుణ మాఫీ దేశ చరిత్రలోనే సాహసోపేతమైన నిర్ణయమని కొనియాడారు. త్వరలోనే రైతులందరికీ కొత్త పాస్ పుస్తకాలు అందజేస్తామని అన్నారు. ప్రజల మధ్యలో ఉంటూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చందుర్తిలో బంద్ విజయవంతం

చందుర్తి, ప్రభాతవార్త.

ఎస్సీ, ఎస్టీలను వర్గీకరిస్తూ సుప్రీం కోర్టు తీర్పుకు వ్యతిరేకంగా మాల మహానాడు ఇచ్చిన పిలుపు మేరకు చందుర్తి మండలంలో బుధవారం బంద్ విజయవంతం అయ్యింది. ఈ సందర్భంగా మాల మహానాడు నాయకులు మాట్లాడుతూ వర్గీకరణ అనేది రాబోయే తరాలకు రిజర్వేషన్లు లేకుండా చేస్తుందని, అలాంటి వర్గీకరణ అనేది దేశంలోని ఎస్సీ, ఎస్టీ ప్రజలకు ప్రమాదకరమని, కేంద్ర ప్రభుత్వమైన బిజెపి రాజ్యాంగాన్ని మార్చే కుట్రలో భాగమే వర్గీకరణ అంశమని, వాటిని తిప్పి కొట్టాల్సిన సమయం వచ్చిందని అన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ముఖ్యంగా విద్యార్థుల భవిష్యత్‌పై తీవ్రంగా ప్రభావం చూపుతుందని, అలాంటి నిర్ణయం సుప్రీం కోర్టు తీసుకోవడం చాలా హేయమైన చర్యని అన్నారు. భారత దేశ వ్యవస్థలన్ని రాజ్యాంగానికి లోబడి పని చేయాలని, కానీ సుప్రీం కోర్టు రాజ్యాంగాన్ని పరిధి దాటి చేస్తున్న చర్యలను ఖండించారు. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును మళ్లీ పునఃసమీక్షించాలని, ఇచ్చిన తీర్పును వెనక్కి తీసుకోవాలని అన్నారు. ఇదే కొనసాగితే భవిష్యత్‌లో ఉద్యమం తీవ్ర రూపం దాల్చుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల కమలాకర్, మండల అధ్యక్షులు నీరటి శ్రీనివాస్, మాల ఐక్య వేదిక మండల ఇన్‌ఛార్జి బత్తుల ఉదయ్, నాయకులు సంటి ప్రసాద్, మెడికాల తిరుపతి, పురుగుల సతీష్, బత్తుల జ్యోతి కుమార్, రాగుల రత్నం, మిత్ర యూత్ అధ్యక్షులు బత్తుల వంశీ, మ్యాకల తిరుపతి, గొంటి మనోజ్, నవీన్, చంటి, వాసు, యూత్ సభ్యులు, అన్ని గ్రామాల అధ్యక్షులు పాల్గొన్నారు.



# వేములవాడ వార్త

# ఘనంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గొట్టి ముక్కుల సురేష్ రెడ్డి జన్మదిన వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గొట్టి ముక్కుల సురేష్ రెడ్డి జన్మదిన వేడుకలను పట్టణంలోని స్ఫూర్తి వికలాంగుల పాఠశాలలో బిజెపి



నాయకులు, జిఎస్ఆర్ అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమంకు నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గొట్టి ముక్కుల సురేష్ రెడ్డి ఇలాంటి మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని, రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బొడ్డుపల్లి కుమార్, కాల్వల శ్రీనివాస్ రెడ్డి, ఉమేష్, రేండ్ల వేణు, తీగల అశోక్, భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్, రజనీకర్, సతీష్, మహేష్, సుమన్ తదితరులున్నారు.

# అందుబాటులో అన్ని వైద్య సేవలు

## -- హెల్త్ సబ్ సెంటర్ భవనానికి భూమి పూజలో చొప్పదండి ఎమ్మెల్యే సత్యం

బోయినిపల్లి, ప్రభాత వార్త:

కోరెం ప్రజలందరికి అందుబాటులో అన్ని వైద్య సేవలు అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుతుందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు. బోయినిపల్లి మండలం కోరెం గ్రామంలో రూ. 20 లక్షలతో హెల్త్ సబ్ సెంటర్ భవన నిర్మాణానికి చొప్పదండి ఎమ్మెల్యే బుధవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ... రాష్ట్ర ప్రజలకు మెరుగైనా వైద్యం అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే నూతనంగా ఆసుపత్రులకు భవనాలు నిర్మిస్తుందని తెలిపారు. ప్రభుత్వ వైద్య దవాఖానాల్లో అన్ని సేవలు కొనసాగుతున్నాయని, ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ చెన్నాడి సుధాకర్ రావు, డిఎంహెచ్ఓ వసంత రావు, మండల తహశీల్దార్ పుష్పలత, డాక్టర్ రేణు ప్రియాంక, కాంగ్రెస్ మండల అధ్యక్షులు వెన్నెల రమణా రెడ్డి, జిల్లా బిసి సెల్ అధ్యక్షులు కూస రవీందర్, మండల సెస్ డైరెక్టర్ కొట్టిపల్లి సుధాకర్, మాజీ జడ్పిటిసి పులి లక్ష్మీపతి గౌడ్, నిమ్మ వినోద్ రెడ్డి, నాగుల వంశీ గౌడ్, పంచాయతీరాజ్ అధికారులు, వైద్యులు, సిబ్బంది, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మత్తుకు అలవాటు పడితే భవిష్యత్ అంధకారం

<u>ముత్తారం, ప్రభాతవార్త.</u>

మత్తుకు అలవాటు పడితే భవిష్యత్ అంధకారమవుతుందని ముత్తారం హెడ్ కానిస్టేబుల్ మధునయ్య అన్నారు. ముత్తారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల



నిరోధంపై విద్యార్థులకు బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ మధునయ్య మాట్లాడుతూ ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్నారని, తద్వారా వారు తమ జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని అన్నారు. మత్తుకు దూరంగా ఉంటే బంగారు భవిష్యత్ నిర్మించుకోగలమని చెప్పారు. మత్తు పదార్థాలను నివారించడంలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ జివిఎల్ఎన్ రావు, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ రాజేశం, ఉపాధ్యాయులు, కానిస్టేబుల్ అశోక్, హోంగార్డ్ వెంకటేశ్వర్లు ఉన్నారు.

## ముత్తారం ఎంపిడిఓగా ఎం.సురేష్ బాధ్యతల స్వీకరణ

<u>ముత్తారం, ప్రభాతవార్త.</u>



ముత్తారం ఎంపిడిఓగా ఎం.సురేష్ బుధవారం పదవీ బాధ్యతల స్వీకరించారు. ఇక్కడ ఎంపిడిఓగా విధులు నిర్వహించిన జి.లలిత కమాన్‌పూర్ మండలానికి ఎంపిడిఓగా బదిలీ కాగా, ఆమె స్థానంలో కమాన్‌పూర్ ఎంపిడిఓగా విధులు నిర్వహిస్తున్న ఎం.సురేష్ ముత్తారం ఎంపిడిఓగా ఉన్నతాధికారుల బదిలీ ఉత్తర్వులతో బాధ్యతలు చేపట్టారు.

## శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయాన్ని దర్శించుకున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు

<u>ముత్తారం, ప్రభాతవార్త.</u>

ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించబడి



గత మూడు రోజుల క్రితం విగ్రహ ప్రతిష్టాపన జరిగిన శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ బుధవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా దూలం రమేష్ సిద్ధాంతి చేపట్టిన ప్రత్యేక పూజలు దొడ్డ బాలాజీ పాల్గొన్నారు.

## జిల్లల్లపల్లిలో ఆంజనేయ స్వామి నూతన ఆలయ దర్వాజ ప్రతిష్టాపన

<u>ముత్తారం, ప్రభాతవార్త.</u>

ముత్తారం మండలం ఖమ్మంపల్లి పంచాయతీ పరిధి జిల్లల్లపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయ స్వామి ఆలయ దర్వాజ ప్రతిష్టాపన మహోత్సవం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రధాన దర్వాజను నిలబెట్టగా గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ నిర్మాణం ఎలాంటి ఆటంకాలు లేకుండా త్వరితగతిన పూర్తయ్యేలా దీవించాలని ఆంజనేయ స్వామివారిని గ్రామస్తులు వేడుకున్నారు.



## ములుగులో యాంటీ లార్వా మందు స్ప్రే

### పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### ములుగు పంచాయతీ కార్యదర్శి పి. రఘు



**ములుగు, ఆగస్టు 21, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ఆదేశం మేరకు ములుగు పట్టణంలో ప్రాణాంతక వ్యాధులు వ్యాప్తి చెందించే దోమల నివారణకై యాంటి లార్వా మందు పవర్ స్ప్రేయర్ ద్వారా ప్రతి ఇంటి ఆవరణలో పిచికారి చేయడం మంగళవారం పంచాయతీ కార్యదర్శి రఘు, సిబ్బంది కలిసి ప్రారంభించారు. ములుగు పట్టణంలోని ప్రతీ వీధిలో ఇట్టి మందును పిచికారి చేసి, ప్రజలకు వ్యాధులు సోకకుండా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి రఘు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రోజులో కనీసం 10 నిమిషాలు వ్యక్తిగతంగా మరియు పరిసరాలను, దోమలు పెరిగే ప్రాంతాలను శుభ్రం చేసుకోవాలని గ్రామ ప్రజలకు ఆయన సూచించారు. వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులైన డెంగ్యు, మలేరియా, ఫైలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, ప్రజలు దోమలు కుట్టకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శితో పాటు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రలైజ్‌డు కిచెన్ విధానం పేరుతోనే హరేరామ, హరేకృష్ణ ఫౌండేషన్ ద్వారా వంటలు

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్

**ములుగు, ఆగస్టు 21, ప్రభాతవార్త :** పాఠశాల వంట కార్మికుల సమస్యలపై బుధవారం తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) రాష్ట్ర వ్యాప్త కార్యక్రమంలో భాగంగా ములుగు జిల్లా కేంద్రంలోని జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాలంబ్గన్న తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ వంట కార్మికుల సమస్యలు పరిష్కరించాలనే లక్ష్యంతో అనేక పోరాటలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తాము చేపట్టిన ధర్నాలు రాస్తారోకోలకు మద్ధతు తెలిపి, న్యాయబద్ధమైన సమస్యలు అన్న సిఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు సీతక్క, కోమటి రెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్యేలు అధికారంలోకి వచ్చినాక వెంటనే వంట కార్మికులకు నెలకు రూ. 10 వేలు వేతనం అందిస్తామని అన్నారని తెలిపారు. ప్రస్తుతం అధికారంలోకి వచ్చాక దానిక భిన్నంగా గ్రామాలలో రాజకీయ కారణాలతో కార్మికులను తొలగించే పనిలో పడ్డారు. కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వచ్చి 8 నెలలు కావస్తున్న ఇంత వరకు ఇంచ్చిన హామీలు నెరవేర్చలేదని ఆయన ఆరోపించారు.

## అందుబాటులో ఎల్లప్పుడు వైద్య సేవలు

**గోవిందరావుపేట, ఆగష్టు 21, ప్రభాతవార్త :** గోవిందరావుపేట మండలంలో ప్రజల ఆరోగ్యాలను ఎల్లప్పుడు పరిరక్షిస్తూనే ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలను ఎప్పటికప్పుడు అందిస్తూనే ఉన్నాము అని, గోవిందరావుపేట మండలం వైద్యాధికారి డాక్టర్ చంద్రకాంత్ అన్నారు. డాక్టర్ చంద్రకాంత్ మాట్లాడుతూ ఆగస్టు నెలలో డెంగ్యూ, మలేరియా ఎలాంటి కేసులు నమోదు కాలేదని, టైఫాయిడ్ కేసులు రోజు 5 నుండి 6 వరకు మరియు వైరల్ ఫివర్ కేసులు రోజు 10 నుండి 15 మధ్యలో పేషెంట్లు వస్తున్నారని, వీరికి రక్త పరీక్షలు చేసి కావాల్సిన మందులు అందిస్తున్నామని ఆయన అన్నారు. 24 గంటలు మండలంలోని ప్రజలకు మండల కేంద్ర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యం అందుబాటులో ఉంటుందని ప్రజలు ఎల్లవేళలా వైద్యాన్ని ఉపయోగించుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.



# మంథని వార్త

## సరోజనమ్మ చిరస్మరణీయురాలు

### - మంత్రి శ్రీధర్‌బాబు

<u>మంథని - ప్రభాతవార్త</u>

స్వర్గీయ మహావాది సరోజనమ్మ అందరికి చిరస్మరణీయురాలని ఆమె



మరణం కుటుంబ సభ్యులకు తీరని లోటని రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఇటీవల మహావాది సరోజనమ్మ స్వర్గస్తులురాలు కాగా బుధవారం మంత్రి శ్రీధర్‌బాబు ఆమె కుమారులు మహావాది సుదీర్,సతీష్‌కుమార్, విజయ్‌కుమార్, కుమార్తె రమాదేవీ లను పరామార్శించారు. ఈ సందర్భంగా సరోజనమ్మతో మంత్రి శ్రీధర్‌బాబుకు ఉన ్న సాన్నిహిత ్యం ఆమె చూపె అభిమానాని ్న మంత్రి గుర్తుచేసుకున్నారు. మం త్రి వెంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీరంభట్ల సంతోషిణి, కాంగ్రెస్ నాయకులు మూల పురుషోత్తం రెడ్డి,శశిభూషణ్‌కాచే, శ్రీరంభట్ల శ్రీనివాస్, పెంటరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## యువత చెడు అలవాట్లకు గురికావద్దు

### మెట్పల్లి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ నిరంజన్‌రెడ్డి

<u>*ఇబ్రహీంపట్నం, ఆగస్టు 21, ప్రభాతవార్త*</u>

మారుతున్న కాలంలో యువత చెడు అలవాట్లకు గురికావద్దని మెట్పల్లి సర్కిల్ ఇన్స్ పెక్టర్ నిరంజన్‌రెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని వర్షకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడురు. అంతకుముందు పాఠశాలలో ఏర్పాటుచేసిన సావిత్రిబాయి పూలే విగ్రహాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేయగా ఆ విగ్రహాన్ని పోలీసులు పరిశీలించారు. అనంతరం సిఐ మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న నేరాలు వివిధ రకాలైన సైబర్ నేరాలపై విద్యార్థులకు సిఐ అవగాహన కల్పించారు.సైబర్ నేరాలకు గురైనప్పుడు వాటి నుండి ఎలా రక్షించుకోవాలో విదార్థులకు వివరించారు. విద్యార్థులు తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకురావాలని కోరారు. ఎస్సై అనిల్, మాజీ ఎంపీటీసిల ఫోరం అధ్యక్షులు పొనకంటి వెంకట్, దొంతుల తుకారం, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# పన్ను వసూళ్లలో పురోగతి అవసరం

**ఆశించిన వసూళ్లు జరగలేదని అసంతృప్తి**

**బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే**

**పోచమ్మమైదాన్ కార్పోరేషన్, ఆగస్టు 21, ప్రభాతవార్త :**

గ్రేటర్ వరంగల్ నగరంలో పన్ను వసూళ్లలో పురోగతి అవసరం అని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్లో పన్ను వసూళ్లపై వార్డు ఆఫీసర్లు, ఆర్ఐలతో సమీక్షించారు.

**ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ...**

ఆర్థిక సంవత్సరం మొదలైన 5 నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు కేవలం 30.12% మాత్రమే పన్ను వసూళ్లు జరిగాయని, ఆశించిన పురోగతి లేదని, డిమాండ్‌కు తగ్గ వసూళ్లు జరగలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. వార్డు ఆఫీసర్లకు వారికి కేటాయించిన ఏరియాపై కనీస పరిజ్ఞానం అవసరం అని ఒక్కొ వార్డు ఆఫీసర్‌కు వారికి ఉన్న డిమాండ్ ప్రకారం ప్రతినెల కనీసం 5-10 లక్షల వసూలు లక్ష్యం నిర్దేశించినట్లు 15 మంది వార్డు ఆఫీసర్లు గత కొన్ని రోజులుగా ఎలాంటి వసూళ్లు జరుపలేదని ఇలాంటి ఘటనలు పునరావృతం ఐతే కఠిన చర్యలు తప్పవని నిర్దిష్ట లక్ష్యాన్ని చేరుకోకపోతే వారిని స్థానచలనం చేయడం జరుగుతుందన్నారు. ఆర్ఐలు, ఆర్ఓలు పన్ను వసూళ్లు చేపట్టేలా వార్డు ఆఫీసర్లను ప్రోత్సహించాలని ఈ సందర్భంగా కమిషనర్ అన్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ రాజేందర్ రెడ్డి, డిప్యూటీ కమిషనరుల్లు కృష్ణా రెడ్డి, రవీందర్ పన్నుల అధికారి బిర్రు శ్రీనివాస్, ఆర్వోలు యూసుఫుద్దీన్, శ్రీనివాస్, సుదర్శన్, షెహజాది బేగం తదితరులు పాల్గొన్నారు.



# గిరిజన బాలుర వసతి గృహాన్ని ప్రారంభించిన కలెక్టర్, ఎమ్మెల్యే

**హన్మకొండజిల్లాబ్యూరో- ప్రభాతవార్త**



బుదవారం హనుమకొండ అశోకకాలనీలో నిర్మించిన గిరిజన కళాశాల బాలుర వసతి గృహాన్ని వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్యతో కలిసి ప్రారంభోత్సవం చేశారు. ఈ వసతి గృహంలో 250 మంది బాలురకు వసతి కల్పించారు. ఈ వసతి గృహ నిర్మాణ వ్యయం రూ.2.15 కోట్ల రూపాయలు, ఈ వసతి గృహంలో కలిపి హనుమకొండలో ఆరు గిరిజన వసతి గృహాలు బాలురకు 4 బాలికలకు, 2 ఉన్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ప్రేమలత, స్థానిక కార్పొరేటర్ నల్ల స్వరూపరాణి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి

**డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ కాజీపేట వెంకటరమణ**



**పోచమ్మమైదాన్ కార్పోరేషన్, ప్రభాతవార్త :**

ఇటీవల వర్షాలు విస్తృతంగా కురుస్తున్నందున కాలానుగుణంగా సంభవించే వ్యాధుల పట్ల ప్రజలు వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కాజీపేట వెంకటరమణ అన్నారు.

బుధవారం కాశిబుగ్గ దేశాయిపేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా దేశాయిపేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నమోదైన మలేరియ వ్యాధిగ్రస్తుని ఇంటిని క్షేత్ర స్థాయిలో పర్యటించి వివరాలు తెలుసుకున్నారు. అక్కడ నిర్వహించిన వైద్య శిబిరాన్ని సందర్శించి ప్రస్తుతం సీజనల్ వ్యాధులు నమోదు అవుతున్న నేపథ్యంలో వైద్య సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ జ్వర పీడితులను గుర్తించి రక్త పరీక్షలు చేసి మెరుగైన వైద్యం అందించాలని తెలిపారు. అదేవిధంగా ప్రజలు కూడా పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించి దోమల ద్వారా నీటటి ద్వారా వచ్చే వ్యాధుల నుండి రక్షణ పొందాలని సూచించారు. ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని అదేవిధంగా మున్సిపల్ సిబ్బంది సహకారంతో నీటి నిలువ ఉన్న ప్రాంతాలలో దోమల నివారణ మందు పిచికారి చేయాలని సిబ్బందికి సూచించారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు జిల్లాలో అదుపులోనే ఉన్నాయని, ప్రజలు వ్యాధుల పట్ల భయభ్రాంతులకు గురికాకుండా జ్వరం వచ్చిన వెంటనే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి నిర్ధారణ పరీక్షలు చేయించుకొని చికిత్స పొందాలని తెలిపారు. ఈ సందర్భంగా నమోదైన మలేరియా వ్యాధిగ్రస్తుని ఇంటి చుట్టుప్రక్కల అల్ఫా సైఫర్మెత్రిన్ అనే దోమల నివారణ మందు పిచికారి చేయడం జరిగిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ కిరణ్, డాక్టర్ భరత్, ఇంచార్జ్ ఎఎంఓ మాడిశెట్టి శ్రీనివాస్, సబ్ యూనిట్ ఆఫీసర్లు అజయ్, విజయేంద్ర కుమార్, హెల్త్ సూపర్వైజరుల్ల సదానందం, మధుకర్, సీఓ జన్ను కోర్నెల్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బల్దియా కమిషనర్‌ను కలిసిన కార్పొరేటర్లు

**స్థానిక సమస్యలపై వినతిపత్రం**

**పోచమ్మమైదాన్ కార్పోరేషన్, ఆగస్టు 21, ప్రభాతవార్త :**

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో డివిజన్ల వారీగా నెలకొన్న పలు సమస్యలపై బుధవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాఖాడెను వారి కార్యాలయంలో కలిసిన కార్పొరేటర్లు ఈ సందర్భంగా వారు నియోజకవర్గంలో ఆయా అభివృద్ధి పనుల టెండర్లు పూర్తయిన పనులను త్వరితగతిన పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అలాగే కొత్త వాటికి టెండర్లకు ఆహ్వానించాలని వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన కార్పొరేటర్ పుర్కాన్ ఆధ్వర్యంలో



కమిషనర్‌కు కార్పొరేటర్లు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా స్పందించిన కమిషనర్ ప్రత్యేక నిధులతో అత్యవసర పనులను వెంటనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బస్వరాజు కుమారస్వామి సురేష్ జోషి, ముష్కమల్ల అరుణ సుధాకర్, పోశాల పద్మ, సోమిశెట్టి ప్రవీణ్, వస్కుల బాబు, బాలిన సురేష్, ఓనీ స్వర్ణలత భాస్కర్ ఉన్నారు.

# భూ క్రమబద్ధీకరణ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి

**జిడబ్ల్యుఎంసి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖడే**



**పోచమ్మమైదాన్ కార్పోరేషన్, ప్రభాతవార్త :**

భూ క్రమబద్ధీకరణ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని జిడబ్ల్యుఎంసి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖడే అన్నారు బుధవారం గ్రేటర్ వరంగల్ పరిధిలోని చింతగట్టు, భీమారం ప్రాంతాల్లో పట్టణ ప్రణాళిక, ఇరిగేషన్ విభాగాల అధికారులు ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణను సంబంధించి నమోదు చేస్తున్న భూమి, ప్లాట్ల వివరాలను కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించిచి సమర్థవంతంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు.

**ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ :**

రాష్ట్ర నరపభుత్వం రూపొందించిన యాప్‌లో క్రమబద్ధీకరణ చేయు భూములు, ప్లాట్ల వివరాలు నిబంధనల మేరకు పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఎల్ఆర్ఎస్ వివరాల నమోదు సమయంలో ప్రభుత్వ భూములకు నష్టం కలగకుండా, నీటటి వనరులు కాలువలు, చెరువుల ఆక్రమణలకు జరగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల స్క్రూటినీ కట్టుదిట్టంగా నిర్వహించి సకాలంలో క్రమబద్ధీకరణ పూర్తి చేయాలన్నారు. అసంపూర్తిగా ఉన్న దరఖాస్తులు సంబంధిత ధ్రువపత్రాలు లేనిచో సంబంధిత దరఖాస్తుదారుని నుండి సేకరించాలని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సిటీ ప్లానర్ రవీంద్ర రెడ్డికర్, ఏసీపీలు శ్రీనివాస్ రెడ్డి, రజిత ఈర్షద్, టిపిఎస్‌లు తదితరులు పాల్గొన్నారు.

# వామ్మో...వైరల్ జ్వరాలు

**కిటకిటలాడుతున్న ఆసుపత్రులు**

**గూడూరు, ఆగస్టు 21, ప్రభాతవార్త**

మండలంలో వైరల్ జ్వరాల తీవ్రత రోజురోజుకు పెరుగుతుండడంతో ఆందోళన నెలకొంటున్నది. చికిత్స కోసం ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులకు జనం క్యూ కడుతున్నారు. తీవ్రమైన జ్వరం, ఒళ్లు నొప్పులతో భాధపడుతున్న జనం కనీసం వారం రోజుల పాటు ఈ వైరల్ జ్వరాలతో పోరాడుతున్నారు. గ్రామాలలో విజృంభిస్తున్న వైరల్ జ్వరాల నివారణకు ఇప్పటికే గత నెల రోజులుగా పిహెచ్‌సిల ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తూ వైద్య సేవలందిస్తున్నప్పటికీ జ్వర పీడితుల సంఖ్య రోజురోజుకు పెరుగుతూనే ఉంది. ఈ ప్రాంత ఏజెన్సీ మండలాలకు సంబంధించి ఏకైక దిక్కుగా ఉన్న గూడూరులోని సిహెచ్‌సికి నిత్యం వచ్చే జ్వర పీడితుల సంఖ్య కూడా భారీగానే ఉంటున్నది. పేరుకు పెద్దాసుపత్రిగా ఉన్నా బెడ్స్ సంఖ్య తక్కువగా ఉండడంతో ఒక్కోసారి ఒక్కొక్క బెడ్‌కు ఇద్దరి చొప్పున పేషంట్లను పడుకోబెట్టి వైద్యం అందించాల్సిన పరిస్థితులు ఉంటున్నాయి. ఎపడమిక్ సీజన్ ప్రారంభమైన తర్వాత సాధారణ ఇన్ పేషంట్ విభాగంతో పాటు కోవిడ్ వార్డు, ఐసియు వార్డులను కూడా చికిత్స కోసం ఉపయోగిస్తున్నారు. పేషంట్ల సంఖ్య అధికంగా ఉంటున్న క్రమంలో ప్రత్యామ్నాయంగా వైద్యులు ఈ ఏర్పాట్లకు చర్యలు చేపట్టారు. గూడూరు సిహెచ్‌సికి ఈ మధ్యకాలంలో ప్రతి నిత్యం 300 వందలకు పైగానే ఓపి ఉంటున్నట్లు తెలిసింది. ఇందులో తొంభైశాతం మంది గూడూరు మండలానికి చెందిన వారే ఉంటుండగా మిగిలిన పదిశాతం పక్క మండలాల నుండి వైద్యం కోసం వస్తున్నట్లు తెలిసింది. ఇక మండలంలో అయోధ్యాపురం, తీగలవేణిల్లో నిర్వహిస్తున్న పిహెచ్‌సిలకు కూడా జ్వర పీడితుల తాకిడీ ఈ మధ్యకాలంలో పెరిగినట్లు సంబంధిత వైద్యాధికారులు చెపుతున్నారు. అయోధ్యాపురం పిహెచ్‌సికి నిత్యం వంద మంది ఓపికి వస్తున్నట్లు చెపుతుండగా దీని పరిధిలోని 12 సబ్‌సెంటర్ల వ్యాప్తంగా కనిష్టంగా 120 మంది ఓపికి వస్తున్నట్లు సమాచారం. ఒక బుధవారం రోజే ఈ పిహెచ్‌సి పరిధిలో 365 మంది వైద్యం కొరకు రాగా అందులో 150 మందికి పైగాలుకు జ్వర పీడితులే ఉన్నట్లు తెలిసింది. సిహెచ్‌సికి వస్తున్న జ్వర పీడితుల్లో వైరల్ ఫీవర్స్‌తో భాధపడుతున్నవారే ఎక్కువగా ఉంటుండగా వారికి రక్త పరీక్షలు నిర్వహించి జ్వర తీవ్రతను బట్టి ఇన్‌పేషంట్లుగా ఉంచుతున్నట్లు తెలిసింది. చికిత్స ఇస్తున్నప్పటికీ రోజుల తరబడిగా జ్వరం తగ్గకుండా ఉన్న వారిని మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో జ్వరాల బారిన పడుతున్న జనానికి ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రైవేటు క్లినిక్‌ల ద్వారా వైద్యం అందిస్తున్న క్రమంలో చికిత్స కొరకు వస్తున్న వారి రద్దీ పెరుగుతున్నది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులను ఆదుకునేందుకు అవసరమైన మందులను అందుబాటులో ఉంచి తక్షణ వైద్య సహాయం అందించాలని ప్రజలు కోరుతున్నారు.



# స్థానిక అవసరాల కోసమే ఫ్రీ ఇసుక విధానం

### స్థానిక అవసరాల కోసమే ఫ్రీ ఇసుక విధానం

### - మానేరును కాపాడాల్సిన బాధ్యత అందరిది

### - అక్రమ ఇసుక రవాణా అందరికీ ప్రమాదకరం

### - పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణా రావు

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

ప్రజల సౌలభ్యం కోసం, స్థానిక అవసరాల కోసం, పేద, మధ్య తరగతి ప్రజలకు ఇండ్ల నిర్మాణానికి భారం కాకూడదనే ఉద్దేశ్యంతో రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా పెద్దపల్లి నియోజక వర్గంలో ఫ్రీ ఇసుక విధానాన్ని అమలు చేస్తున్నట్లు పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణా రావు అన్నారు. బుధవారం పట్టణంలోని స్థానిక గార్డెన్‌లో ఇసుక ట్రాక్టర్ యాజమానులు, డ్రైవర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇసుక రీచ్‌లను ఏర్పాటు చేసి లారీల ద్వారా ఇసుకను హైదరాబాద్ వంటి నరగాలకు విచ్చలవిడిగా పంపించి సొమ్ము చేసుకుందని విమర్శించారు. అలాగే స్యాండ్ ట్యాక్స్ విధానం ద్వారా స్థానిక అవసరాలకు కూడా ప్రజలపై భారం మోపిందని అన్నారు. సాండ్ టాక్స్ విధానంలో ఎస్ఆర్ఓలు ఇష్టానుసారంగా ఇసుక రవాణాకు అక్రమ అనుమతులు ఇచ్చి పెద్ద దందా నడిపారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఈ సమస్యలు అన్ని అధిగమించి ప్రజలకు ఫ్రీ ఇసుకను ఇస్తామని, లారీల ద్వారా ఇసుక రవాణాను జరుపబోమని హామీ ఇవ్వడం జరిగిందని ఎమ్మెల్యే విజయ రమణా రావు అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు తాను ఎమ్మెల్యేగా గెలిచిన తెల్లవారి నుంచే ఇసుక లారీలను కట్టడి చేయడం, ఫ్రీ ఇసుకను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. అయితే కొంత మంది అతి ఆపేక్ష వల్ల లారీల ద్వారా ఇసుక తరలింపు జరుగుతోందని చెప్పారు. ఈ వ్యవహారం వల్ల ఫ్రీ ఇసుక విధానానికి ఆటంకాలు ఏర్పడి, తిరిగి సాండ్ ట్యాక్స్ విధానాన్ని అమలు చేసేందుకు జిల్లా కలెక్టర్ నిర్ణయించారని తెలిపారు. అక్రమంగా ఇసుక డంపులు ఏర్పాటు చేయం, లారీల ద్వారా ఇసుకను పంపడం, రాత్రుల్లో ట్రాక్టర్ల ద్వారా ఇసుక రవాణా సాగించడం వంటి చర్యల వల్ల జిల్లా కలెక్టర్ తీవ్రంగా పరిగణించారని పేర్కొన్నారు. తిరిగి తాను జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి మరొక అవకాశం ఇవ్వాలని కోరగా, అంగీకరించారని, అయితే ట్రాక్టర్ యాజమానుల తరుపున అక్రమ రవాణా చేయమని బాధ్యత వహించి లెటర్ ఇవ్వాలని కలెక్టర్ కోరినట్లు చెప్పారు. దీనికి అంగీకరించి తాను కలెక్టర్‌కు లెటర్ ఇస్తున్నట్లు చెప్పారు. ఇందుకు సంబంధించిన లెటర్‌ను ట్రాక్టర్ యాజమానుల సమక్షంలో ఆర్డీఓకు అందజేశారు. ఉదయం 6గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు మాత్రమే ఇసుక రవాణా చేయాలని అధికారులు నిర్ణయించారని చెప్పారు. నిర్ణయాన్ని ఎవరూ అతిక్రమించిన ఇక తాను బాధ్యత వహించబోనని ఆయన స్పష్టం చేశారు. గతంలో ఉన్న పాలకులు, స్థానిక అధికార యంత్రాంగం ఇసుక రవాణా చేస్తూ పబ్బం గడుపుకున్నారని, తాను మాత్రం అవినీతికకి పాల్పడే పరిస్థితి లేదని స్పష్టం చేశారు. అలాంటి పరిస్థితి వస్తే అవసరమైతే రాజకీయాల నుంచి తప్పుకుంటానని ఎమ్మెల్యే విజయ రమణా రావు బావోద్వేగంతో పేర్కొన్నారు. అవినీతికి తలొగ్గేది లేదని స్పష్టం చేశారు. మానేరు వాగును కాపాడుకుంటేనే బావితరాలకు ప్రకృతి సంపద లభిస్తుందని, లేకుంటే మానేరు గల్ల అయి అందరికీ చెడ్డ పేరు వస్తుందని ఎమ్మెల్యే అన్నారు. ఇందుకోసం ప్రతీ ఒక్కరూ సహకరించాలని ఎమ్మెల్యే చేతులు జోడించి అభ్యర్థించారు. అంతకు ముందు పలువురు ట్రాక్టర్ యాజమానులు మాట్లాడి ఫ్రీ ఇసుక విధానం తీసుకు వచ్చి ఎమ్మెల్యే విజయ రమణా రావు అందరికీ న్యాయం చేశారని అన్నారు. ఇక ముందు నుంచి అక్రమాలకు పాల్పడే వారి పట్ల ఎలాంటి చర్యలు తీసుకున్న తమకు అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ గంగయ్య, గనులు, భూగర్భ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్, సిఐ, తహశీల్దార్, ఎస్ఐ, ట్రాక్టర్ యాజమానులు, తదితరులు పాల్గొన్నారు.



# డయాలసిస్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి

### - 5పడకల డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి శ్రీధర్‌బాబు

మంథని - ప్రభాతవార్త

మంథని ప్రాంతంలోని ప్రజలు డయాలసిస్ కోసం దూర ప్రాంతాలకు వెళ్లి ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా వారికి అందుబాటులో ఉండే విధంగా మంథనిలో 5పడకల డయాలసిస్ కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకరావటం జరిగిందని దీనిని ప్రజలు పూర్తిస్తాయిలో సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. బుధవారం మంథని సామాజిక ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన డయాలసిస్ కేంద్రాన్ని పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ, మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పెంద్రు రమసురేష్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథనిలో డయాలసిస్ కేం ద్రాన్ని మంజూరు చేసిన వైద్యఆరోగ్య మంత్రికి, డిప్యూటీసిఎంకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. డయాలసిస్ కేంద్రం పరిసరాలను సిబ్బంది పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇక్కడ పారిశుద్య నిర్వాహణ పకడ్బందీగా ఉండేవిధంగా వైద్యులు, సంబంధిత అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని ఆయన అన్నారు. డయాలసిస్ కోసం ప్రజలు దూరప్రాంతాలకు వెళ్లే అవసరం లేకుండా మంథనిలోనే అందుబాటులోకి రావటం సంతోషకరమన్నారు. మహదేవపూర్‌లో ప్రభుత్వ ఆసుపత్రిలో 5పడకల డయాలసిస్ కేంద్రం ప్రజలకు అందుబాటులో ఉందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సింగిల్ యూజెస్ ఫిల్టర్ ద్వార రోగులకు డయాలసిస్ సేవలు అందిస్తున్నామని అన్నారు. రోగుల సంఖ్యను బట్టి ముందస్తుగా పరికరాలను అందుబాటులో ఉండేవిధంగా అధికారులు చూసుతుకోవాలన్నారు. మండలంలోని గుంజపడుగులో వైరల్ ఫివర్ కేసులు ఎక్కువగా ఉన్నాయని అక్కడ ప్రత్యేక హెల్త్‌క్యాంపు ఏర్పాటు చేయాలని అదేవిధంగా ఇంటింటికి వెళ్లి సరే ్వచేపట్టి అవసరమైన పరీక్షలు నిర్వహించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో హనుమనాయక్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్‌కుమార్, జిల్లా అసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీదర్, ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రాజశేఖర్, మున్సిపల్ వైస్‌చేర్మన్ సీపతి బానయ్య కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



# రోబో ఆకారంలో క్యారెట్

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణానికి అనుకోని ఉన్న తులసినగర్ వాసి కల్లూరి నవీన్‌కు కూరగాయలు తేవడానికి రైతు బజార్‌కు వెళ్లగా తను క్యారెట్,కూరగాయలు కొనుగోలు చేసి ఇంటికి వచ్చి వాటిని తీసి చూడగా అందులో వింత ఆకారంలో రోబో ఆకారంలో ఉన్న క్యారెట్ కనిపించింది దానిని తులసినగర్ వాసులు,ప్రజలు వింతగా చూస్తున్నారు.



# కాంగ్రెస్ నారాయణరెడ్డి సేవలు మరువలేనివి

### - రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు

మంథని - ప్రభాతవార్త

మంథని నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ముస్కుల నారాయణరెడ్డి చేసిన సేవలు మరువలేనివని ఆయన పార్టీకి చేసిన సేవలకుగుర్తుగా మంథనిలో ఆయన నివాసం ఉండే ప్రాంతానికి ఎంఎన్ఆర్ నగర్‌గా పేరు పెట్టినట్లు రా ష్ట ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. బుధవారం మంథని



పట్టణంలో ముస్కుల నారాయణరెడ్డి 21వ వర్ధంతి కార్యాక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్బంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు ఆర్పించారు. అనంతరం మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ తన తండ్రి దివంగత సీ ్పకర్ శ్రీపాదరావుకు అత్యంత సన్నిహితంగా ఉంటూ కాంగ్రెస్ పార్టీ అబివృద్ధికి విశేష కృషిచేశాడని ఆయన సేవలకు గుర్తింపుగా ఆనాడు రాష్ట్ర అగ్రోస్ డైరక్టర్‌గా అదేవిధంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షునిగా పార్టీకి ఎనలేని సేవలు చేశారని ఆయన అన్నారు. ఆయన సేవలకు గుర్తుగా నారాయణరెడ్డి నివాసం ఉండే ప్రాంతానికి ఎంఎన్ఆర్ నగర్‌గా నామకరణం చేటయటం జరిగిందన్నారు. ఆయన ఆశయ సాదనకోసం కాంగ్రెస్ కార్యకర్తలు పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ, రాష్ట్ర ట్రేడింగ్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాశ్‌రెడ్డి, ముని ్సపల్ చైర్‌పర్సన్ పెంద్రు రమసురేష్‌రెడ్డి, జిల్లా కిసాన్‌సెల్ అధ్యక్షుడు ముస్కుల సురేందర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, నారాయణరెడ్డి తనయుడు ముస్కుల శ్రవణ్‌కుమార్‌రెడ్డి, నారాయణరెడ్డి సోదరుడు ముస్కుల వెంకటరెడ్డి, యూత్‌కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి సంతోష్‌రెడ్డి, ముస్కుల లోకేందర్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటిచైర్మన్ ఆజీంఖాన్ తో పాటు నారాయణరెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. తదితరులు

# వృద్దుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

### ఆర్డీవో మధుసూధన్,సీనియర్ సిటిజెన్స్ ఆధ్వర్యంలో

### జాతీయ వృద్దుల దినోత్సవం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

వయోవృద్దుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో వయోవృద్దుల సంక్షేమ, రక్షణ, పోషణ చట్టం పకడ్బందీగా అమలు అవుతుందని వయోవృద్దుల సంక్షేమ చట్టం ట్రిబ్యునల్ చైర్మన్, జగిత్యాల డివిజన్ ఆర్డీవో పి. మధుసూదన్ అన్నారు. బుధవారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ కార్యాలయంలో జాతీయ వృద్దుల దినోత్సవంను నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజెన్స్ సంక్షేమ రక్షణ చట్టం పిలుపు పుస్తకాలను జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ ఆవిష్కరించారు. 16 మంది విశిష్ట వయోవృద్దులను ఆరుగురు ఉత్తమ కొడుకులు కోడళ్లను సన్మానించారు. అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ వయోవృద్దులైన తల్లిదండ్రులను నిరాదరణకు గురిచేస్తే 6 నెలలకు పైగా జైలు శిక్షతో పాటు జరిమానా విధించే వీలుందన్నారు. సీనియర్ సిటిజెన్ ్స జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ ఆద్వర్యంలో సంఘ ప్రతినిధులు వయోధికుల చట్టంపై అవగాహన సదస్సులు, కౌన్సిలింగ్‌లు నిర్వహిస్తుండడంను అభినందించారు. సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ వయోధికుల కోసం అన్ని మున్సిపాలిటీల్లో జిల్లా, డివిజన్, మండల కేంద్రాల్లో డే కేర్ సెంటర్ల ఏర్పాటుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో వయోధికుల కేసుల పరిష్కారంలో జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి, ఆర్డీవోలు మధుసూదన్, ఆనంద్ కుమార్, శ్రీనివాస్‌లు రాష్ట్రంలో నెంబర్ వన్‌గా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలింగ్ అధికారి పి. హన్మంతరెడ్డి, కోశాధికారి వెల్ముల ప్రకాష్‌రావు, ఉపాద్యాక్షులు బొల్లం విజయ్, ఎండి యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కె. సత్యనారాయణ, కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం, కార్యదర్శి గంటేడి రాజ్‌మోహన్, మెట్‌పల్లి డివిజన్ అద్యక్షుడు ఒజ్జల బుచ్చిరెడ్డి, ధర్మపురి నియోజకవర్గ అధ్యక్షుడు కండ్లే గంగాధర్, ఉమ్మడి జిల్లా విద్యార్థి జెఎసి అధ్యక్షుడు దోనూరి భూమాచారి, వివిధ సంఘాల ప్రతినిధులు ఎండి ఎక్బాల్, రాజ్‌గోపాల్‌చారి, సింగం గంగాధర్, మారుతి రావు, హన్మండ్లు, సింగం భాస్కర్, కొక్కు నారాయణ, మోతె గంగారాం, దిండిగాల విఠల్, సయ్యద్ యూసుఫ్, సింగం భాస్కర్, కొండాపూర్ యాకూబ్, గంగం జలజ, సింగం పద్మ, బక్కశెట్టి లక్ష్మి, దేవేంద్రమ్మ, కరుణ, విజయ, జిల్లా డివిజన్ మండలాల సీనియర్ సిటిజెన్స్ పెన్షనర్ల వివిధ యువజన, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.